# మచ్చలేని సేవలను నిర్వర్తించాలి..!

## రెవెన్యూ అధికారులకు జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సూచన



కడప, మేజర్‌న్యూస్: ప్రభుత్వ అధికారులు ప్రజల్లో నమ్మకాన్ని, గౌరవాన్ని, ఆదరణను పెంపొందించేలా.. నిబద్ధతతో మచ్చలేని సర్వీసులను అందించాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు.. ఆర్డిఓలు, తహశీల్దార్లకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ విసి హాలులో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు.. జేసీ గణేష్ కుమార్, డిఆర్వో గంగాధర్ గౌడ్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ లతో కలిసి జిల్లాలోని అన్ని డివిజన్ల ఆర్డిఓలు, మండలాల తహశీల్దార్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ అధికారులు.. వారి అధికారాన్ని ప్రజలకు సేవ చేయడానికి మాత్రమే ఉపయోగించాలన్నారు. నైతిక విలువలను విస్మయిస్తే.. అధికారం దుర్వినియోగం అవుతుందన్నారు. అధికారాన్ని దుర్వియోగిస్తే.. దాని పర్యవసానం తీవ్రంగా ఉంటుందని.. ప్రజలే అధికారులకు గుణపాఠం చెబుతారన్నారు. గతంలో జరిగిన కొన్ని సంఘటనలను ఉదహరిస్తూ అధికారులు నైతిక విలువలు కోల్పోయి.. అత్యాశ, అక్రమ సంపాదనపై ఆకర్షితులైతే సహించేది లేదని జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవోలు మధుసూదన్, శ్రీనివాసులు, వెంకట రమణ, వెంకటేశ్వర్లు, అన్ని మండలాల తహశీల్దార్లు పాల్గొన్నారు.

17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
14 గురువారం, మార్చి 2024 పేజీలు: 08

# రీ పోల్ లేని ఎన్నికలే లక్ష్యం

● ప్రశాంత వాతావరణ ఎన్నికలకు కృషి చేయండి ● నోటిఫికేషన్ రాగానే ఈసీఐ మార్గదర్శకాలను పక్కాగా అమలు చేయాలి ● కలెక్టర్లు, ఎస్పీలకు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశాలు



రాయచోటి, మేజర్‌న్యూస్: ఎలాంటి హింసాత్మక సంఘటనలు రీ పోల్ కు చోటు లేని ఎన్నికలే లక్ష్యం కావాలని, స్వేచ్ఛాయుత ప్రశాంత వాతావరణ ఎన్నికలకు కృషి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. బుధవారం సాయంత్రం విజయవాడ లోని ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుంచి 2024 సాధారణ ఎన్నికల నిర్వహణ, సంసిద్ధత, చేపట్టాల్సిన ముందస్తు ఏర్పాట్లు, తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్లు ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. రాయచోటి కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, ఎస్పీ కృష్ణారావు, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయగానే మోడల్ కోడ్ మార్గదర్శకాలను పక్కగా అమలు చేయాలన్నారు. నగదు, మద్యం రవాణా, మెటల్ వస్తువుల రవాణా పై నిఘా పటిష్టం చేయాలన్నారు. అలాగే బోర్డర్ పాయింట్స్ లోని చెక్ పోస్ట్ లలో కూడా నిఘాను పెంచాలని సూచించారు. ఎంసీఎంసీ, ఫ్లయింగ్, సర్వైవలెన్స్, వీడియో, పోలీస్ బృందాలు 24 గంటలు అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంకుల నుంచి లక్షకు పైబడి విత్డ్రా చేసే వ్యక్తిగత, డిపెండెన్స్, రాజకీయ పార్టీల ఖాతాలు, ఆర్ టి జి ఎస్ ద్వారా ఒకరి నుంచి ఎక్కువ మందికి జరిపే నగదు లావాదేవీలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. రోజువారి మద్యం అమ్మకాలపై నిఘా ఉంచాలన్నారు. గత ఏడాది ఇదే సమయానికి జరిగిన మద్యం అమ్మకాలను దృష్టిలో ఉంచుకొని, ప్రస్తుతం రోజువారి 30 శాతం పెరిగిన మద్యం అమ్మకాలపై కూడా దృష్టి పెంచాలన్నారు. విస్తృతంగా తనిఖీలు నిర్వహించి 50 వేలకు మించిన నగదు,10వేలకు మించిన వస్తువుల రవాణాను అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా భారీగా నలదు నిల్వలు, వస్తువులు నిల్వలు చేసినట్లు సమాచారం అందిన వెంటనే ఫ్లయింగ్ స్క్వాడ్లు, ఇన్కమ్ టాక్స్ శాఖలను అప్రమత్తం చేయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, ఎంసిసి, ఎస్ఎస్టి, ఎఫ్ఎస్టి బృందాల కార్యక్రమంపై నిర్దేశిత నమూనాలో రోజువారి నివేదికలను పంపాలని చెప్పారు. కలెక్టర్లు, ఎస్పీలు 24 గంటలు పనిచేసేలా కమాండ్ కంట్రోల్ రూములు ఏర్పాటు చేసి, వాటి గురించి ప్రజల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని సూచించారు. అంతకుముందుగా ఫామ్స్ పెండెన్సీ, ఫామ్ 7 పరిష్కారం, మీడియాలో మరియు రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదుల పరిష్కారం, ఓటరు కార్డుల ప్రింటింగ్ మరియు పంపిణీ తదితర అంశాలపై ముఖ్య ఎన్నికల అధికారి కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో డిఆర్ఓ సత్యనారాయణరావు, ఎస్డిసి వెంకటసుబ్బయ్య, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.?

# కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు. బుధవారం దేశ ప్రధాని నరేంద్ర మోదీ పీఎం- సూరజ్ జాతీయ పోర్టల్ లాంచ్ కార్యక్రమంలో భాగంగా దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలోని 510 జిల్లాలకు చెందిన వివిధ పథకాల లబ్ధిదారులతో దూరదర్శన్ లో వర్చువల్ విధానంలో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ... పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అర్హులందరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలన్నారు. లబ్ధిదారులు ఏ రంగంలో అయితే రుణాలు పొందారో తీసుకున్న రుణాలను వాటికి మాత్రమే ఖర్చు చేసి వచ్చిన ఆదా యంతో తిరిగి రుణాలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలలో రుణాలు పొందిన లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# జయచంద్రారెడ్డి కి ఒక అవకాశం ఇవ్వండి

## దాసరిపల్లి కల్పన రెడ్డి



పెద్దమండ్యం, మేజర్‌న్యూస్: పెద్దమండ్యం మండలం మందలవారిపల్లె, దిగువపల్లి పంచాయతీలలోని గింరిజన తండాలలో బుధవారం తంబళ్లపల్లె తెలుగుదేశం పార్టీ అభ్యర్థి దాసరిపల్లి జయ చంద్రారెడ్డి సతీమణి దాసరిపల్లి కల్పన రెడ్డి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గిరిజన తండాలలోని మహిళలు తమ సాంప్రదాయ దుస్తులను ధరించి కల్పనకు నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ పథకాలను మహిళలకు కల్పన కూలంకషంగా వివరించి రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యేగా తన భర్త జయచంద్రారెడ్డికి ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపించాలని భవిష్యత్తులో మీ తోపాటు మీ బిడ్డల భవిష్యత్తుకు అండగా ఉంటామని గిరిజన తండాలలోని సమస్యలను పరిష్కరించి ప్రతి ఒక్కరూ ఆర్థిక సమానత్వం సాధించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. .గిరిజన తండాలలో కల్పన ఇంటింట ప్రచారం నిర్వహించగా ప్రతి ఇంటి గడపలో గిరిజన మహిళలు ఆమెకు కర్పూర హారతులు తో స్వాగతం పలకడం విశేషం. ఆమె వెంట తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు, గిరిజనులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# టిడిపికి ఓటు వేస్తేనే రాయచోటి అభివృద్ధి సాధ్యం

## మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





రాయచోటి, మేజర్‌న్యూస్: టిడిపి విజయం సాధిస్తేనే రాయచోటి అభివృద్ధి చెందుతుందని రాయచోటి టిడిపి అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలియజేశారు. బుధవారం రోజు 9, 11,12 వార్డులలో రెండవ రోజు ప్రచారం కొనసాగించిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటిలో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా గడపగడపకు ప్రచారం చేస్తూ ముందు కొనసాగుతున్నారు, ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటు వేసి రాయచోటి అసెంబ్లీ, పార్లమెంటు స్థానాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా 9 వార్డుకు చెందిన మహిళలు మాట్లాడుతూ నాలుగు సార్లు శ్రీకాంత్ రెడ్డి కి ఓటు వేసి గెలిపిస్తే చేసింది ఏమీ లేదన్నారు.వీధులలో మురికి కాలవలు ఉప్పొంగి రోడ్డుపైకి మురుగునూరు వచ్చి దుర్వాసకు ప్రజలు రోగాలను పడుతున్న పడుతున్న పట్టించుకోలేదని పేర్కొన్నారు. ఈసారి టిడిపి జనసేన ఉమ్మడి ప్రభుత్వంతోనే గెలిపించుకుంటే మీ సమస్యలన్నీ తీరడమే కాకుండా రాయచోటి అభివృద్ధితో పాటు ఆంధ్రప్రదేశ్ కూడా అభివృద్ధి చెంది, యువతకు ఉద్యోగ అవకాశాలు సంక్షేమ పథకాలు అందుతాయని రంజాన్ తోఫా సంక్రాంతి కానుక లాంటి పథకాలు తిరిగి అమలులోకి వస్తాయని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు మండిపల్లి రాహుల్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజులకు ఖాదర భాష, ప్రముఖ వ్యాపారవేత్త కోడి శ్రీను,బెఫారి జాఫర్ వలి,సౌండ్ అల్లా బకాస్, మదన,గాంజా గౌస్ ఖాన్ కుమారుడు సయ్యద్, నౌషాద్, జగదీష్, గౌస్ సయ్యద్, యునెస్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు

# ఆలయ ఆవరణలో ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు



సిద్దవటం, మేజర్‌న్యూస్: సిద్దవటం మండలం వంతాటిపల్లి గ్రామంలో లంకమల్ల అడవుల్లో వెలసిన శ్రీ నిత్య పూజ స్వామి దేవస్థానం సంబంధించిన 7 నుండి 9 వరకు జరిగిన మహ శివరాత్రి సందర్భంగా నిత్య పూజ స్వామిని దర్శించుకున్న భక్తులకు పంచలింగాల వద్ద దాతలు అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. అటవీ ప్రాంతంలోని వన్యప్రాణులను దృష్టిలో ఉంచుకుని పంచలింగాల ఆవరణలో మరియు నిత్య పూజ స్వామి దేవస్థానం ఆవరణలో భక్తులు పడేసిన ప్లాస్టిక్ గ్లాసులు విస్తరులు వాటర్ ప్యాకెట్లు తదితర వ్యర్థ పదార్థాలను అటవీశాఖ వారు పర్యవేక్షణలో ప్రధాన రహదారిలో వంకలో కోనేరు వద్ద కూలీలతో తొలగించి శుభ్రం చేశామని ఆలయ ఈవో మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొండారెడ్డి ఆలయ ఉద్యోగి చంద్ర అటవీశాఖ వారు పాల్గొన్నారు.

## ఆర్టీపిపి సిఈ బదిలీ



యర్రగుంట్ల మేజర్‌న్యూస్: మండలం లోని డాక్టర్ ఎం వి ఆర్ రాల సీమ థర్మల్ విద్యుత్ కేంద్ర సీఈ నాగ రాజు బుధవారం బదిలీ అయ్యారు. ఈయన విజయవాడలోని విటిపిఎస్ కు బదిలీపై వెళ్లారు. విద్యుత్ సౌదాలో విధులు నిర్వ హిస్తున్న గోరీపతిని ఆర్టిపిపి సీఈగా ప్రభుత్వం నియమించింది. మరో రెండు మూడు రోజుల్లో గోరీపతి తన బాధ్య తలను స్వీకరిస్తారని, అంతవరకు ఇంచార్జ్ సీఈగా ఎస్ఈ సోమశేఖర్ రెడ్డిని నియమిస్తున్నట్లు ప్రభుత్వం నుండి ఉత్తర్వులు అందాయని తెలిపారు. బదిలీపై వెళుతున్న సీఈ నాగరాజును ఆర్టిపిపి ఉద్యోగ, కార్మిక యూనియన్ నాయ కులు, ఎస్ఈ లు, ఏడిలు ఏఈ లు పూలమాలలు, శాలు వాలతో ఘనంగా వీడ్కోలు పలికారు.

## పేదల సొంతింటి కలను సాకారం చేసిన సీఎం జగన్

### - కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి కితాబు



మదనపల్లె, మేజర్‌న్యూస్: పేదల సొంతింటి కలను సాకారం చేసిన నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి కితాబునిచ్చారు.ఆయన చేతుల మీదుగా చేతుల మీదుగా లబ్దిదారులకు జగనన్న ఇంటి పట్టాలను అందజేశారు.బుధవారం పంచాయతీ పరిధిలోని లబ్దిదారులకు జగనన్న ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ పసుపులేటి చలపతి హాజరయ్యారు.జగనన్న గృహ నిర్మాణ పథకం కింద 238 మందిని అధికారులు అర్హులుగా గుర్తించగా,వారికి సర్పంచ్ చలపతి చేతుల మీదుగా ఇళ్ల పట్టాలను అందించారు.అదేవిధంగా పంచాయతీలోని రేషన్ కార్డు కలిగిన 369 మందికి ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ చలపతి మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. జగనన్న ఇళ్ల పట్టాలు లబ్దిదారులకు ఓవరం లాంటివి అన్నారు. ఎవరైనా అనారోగ్యం బారిన పడినప్పుడు ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఏ ఆస్పత్రిలోనైనా ఈ ఆరోగ్య శ్రీ కార్డును ఉపయోగించుకోవచ్చుని సూచించారు.అంతేకాకుండా నవ రత్నాలు సంక్షేమ పథకాలను సకాలంలో అందజేస్తూ ప్రజల జీవితాల్లో సీఎం జగన్ వెలుగులు నింపారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డిఏ ఇర్ఫాన్, విఆర్ఓ స్వర్ణలత,పంచాయతీ సెక్రటరీ బాబా మస్తాన్లతోపాటు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి టెక్నికల్ సింపోసియంలో సత్తాచాటిన మిట్స్ విద్యార్థులు

### - ద్వితీయ,తృతీయ బహుమతులు కైవసం



కురబలకోట, మేజర్‌న్యూస్ : మండలంలోని అంగళ్లు వద్ద గల మదన పల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) మదనపల్లి నందు బి.టెక్ - కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో మూడవ సంవత్సరము చదువుతున్న విద్యార్థులు తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూర్‌లోని డాక్టర్ ఎన్‌జిపి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో జరిగిన "హెనోసిస్" జాతీయ స్థాయి టెక్నికల్ సింపోసియం పోటీలలో ప్రతిభ కనపరిచి రెండు, మూడవ బహుమతులు పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు.వి.శరణ్ మరియు జి.తేజ పరిశోధన పత్ర పోటీలలో రెండవ బహుమతి మరియు హర్షవర్ధన్,తేజలు అదే పోటీలలో మూడవ బహుమతి పొందినట్లు ఆయన అన్నారు.గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రము అందజేసినట్లు ఆయన అన్నారు.ఎన్.అనిల్ కుమార్, జె.అనూష, ఆర్.అరవింద్, వై.భరత్, ఎన్.దశరథ రెడ్డి, ఎం.లక్ష్మీదేవిలు ఇతర పోటీలలో పాల్గొని ప్రతిభ కనపరిచినట్లు ఆయన అన్నారు. గెలుపొందిన విద్యా ర్థులను కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్,విభాగాధిపతి డాక్టర్ కల్పన తదితరులు అభినందనలు తెలియజేశారు.

## ఇందిరమ్మ అభయం పథకంతో ప్రతి కుటుంబానికి భరోసా

### - కాంగ్రెస్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ వెల్లడి



రామసముద్రం, మేజర్‌న్యూస్ : ఇందిరమ్మ అభయం పథకంతో ప్రతి కుటుంబానికి భరోసా లభిస్తుందని మదనపల్లె కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ పేర్కొన్నారు.ఆయన ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో రామసముద్రం మండలంలో మండల అధ్యక్షులు ఖాదర్ బాషా ఆధ్వర్యంలో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ ప్రజలకు సుపరిపాలన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్య మన్నారు. దేశప్రజలు కాంగ్రెస్ పాలన కోసం ఎదురుచూస్తున్నా రన్నారు. అధికారం లోకి వచ్చిన వెంటనే ప్రతి మహిళకు నెలకు రూ.5 వేల రూపాయలు సాయం అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మదనపల్లె రూరల్ మండల అధ్యక్షులు వై.సురేంద్ర రెడ్డి,నిమ్మనపల్లి మండల అధ్యక్షులు పి. ముబారక్ ఖాన్, ఎస్సీ సెల్ జిల్లా ఇ.రవీంద్ర,మదనపల్లె పట్టణ ఉపా ధ్యక్షులు పి.పాలేటి, పట్టణ మహిళా అధ్యక్షురాలు వై.ఈశ్వరమ్మ, పట్టణ మైనారిటీ అధ్యక్షులు మహబూబ్ పీర్, నిమ్మనపల్లె మండల బిసి సెల్ అధ్యక్షులు అర్ నాగరాజు, అన్నమయ్య జిల్లా మీడియా కో-ఆర్డినేటర్ ఎస్.ఎం.రఫీ, అన్వర్,రమేష్,అమీర్ జాన్, భానుప్రకాష్, సయ్యద్,సోను తదితరులు పాల్గొన్నారు.

## పదిలో మంచి ఫలితాలు సాధించాలి

### - అక్షర కళాశాల కరస్పాండెంట్ బి.విజయభారతి

### - విద్యార్థులకు పరిక్ష సామాగ్రి పంపిణీ



వేంపల్లె మేజర్‌న్యూస్: రానున్న పదోతరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని అక్షర బాలికల జూని యర్ కళాశాల కరస్పాండెంట్ బి. విజయ భారతి ఆకాంక్షించారు. బుధ వారం స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠ శాలలో ఆమె పదో తరగతి విద్యా ర్థులకు పరిక్షకు అవసర మయ్యే సామాగ్రిని పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు భయాన్ని విడనాడి, ఆత్మ విశ్వాసం, సంకల్ప ధ్యేయంతో పరిక్షలు రాసి ఉత్తీర్ణులు కావాలన్నారు. అలాగే కష్టపడి..ఇష్టపడి చదివినప్పుడే మంచి విజయాన్ని సొంతం చేసుకోగలమని తెలిపారు. అలాగే పరిక్షల్లో తీసు కోవాల్సిన మెళకువలపై చక్కగా విశదీకరించారు. అనంతరం 10 వ తరగతి విద్యార్థినీలకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నారాయణమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండ

### చెక్కులను అందచేసిన ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి



రాయచోటి మేజర్‌న్యూస్: బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొండంత అండగా నిలబడుతోందని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం రాయచోటి పట్టణంలోని వైఎస్ఆర్ సీపీ కార్యాల యంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 9 మంది లబ్ధిదారులకు 8.10 లక్షల విలువ చేసే చెక్కులను,శ్రీకాంత్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఆర్థికంగా చితికి పోయిన వారికి ఆ ఇంటి పెద్దకొడుకుగా సీఎం జగన్ కొండంత అండగా నిలుస్తున్నా రన్నారు. బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. ఈ సందర్భంగా లబ్దిదారులు మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్ సహకారాన్ని మరువలేమని సీఎం సహాయనిది చెక్కులు అందు కున్న లబ్ది దారులు పేర్కొన్నారు. తమకు ఆరోగ్యాలు బాగలేక ,వైద్యానికి అప్పులు చేసి ఖర్చులు పెట్టుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న తరుణం లో ముఖ్య మంత్రి సహాయనిది ద్వారా ఆదుకున్నారన్నారు. తమకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి జగన్, ఎంతో సహకరించిన ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి లకు లబ్దిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్య క్రమంలో మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డి, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి, మండల జె సి ఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణా రెడ్డి, ఎంపిటిసి మీసాల ఆంజనేయులు, కృష్ణయ్య ,రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ఆవరణలో ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు



రామాపురం మేజర్‌న్యూస్:మండలం లోనిచిట్లూరు గ్రామం కొండవాండ్ల పల్లి నుంచి ఎన్నికల ప్రచారాన్ని లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ విశ్వనాథరెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ గడికోట జనార్ధన్ రెడ్డి, చిట్లూరు గ్రామ సర్పంచ్ రామాంజులు, గ్రామము లోని ఆత్మీయత అభిమాను ల భారీ జనసందోహం మధ్య ప్రచారం నిర్వహించారు. ప్రచారం లో భాగం గా ప్రజలతో వారు మాట్లాడుతూ చిట్లూరు గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశాం .. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను ప్రభుత్వం ద్వారా అందజేశాము. గడప వద్దకే పాలన అందించిన మన సీఎం జగన్ అన్న ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావాలంటే మనం అందరం ఫ్యాన్ గుర్తు కు ఓటు వేసి మన ఎమ్మెల్యే గడికోట శ్రీ కాంత్ రెడ్డి అన్న గారిని గెలిపించుకుందామని వారు ఓటర్లనుకోరారు. ఈ కార్యక్రమం లో సింగిల్ విండో ,అయోధ్యపురం పెద్ది రెడ్డి, మాజీ సర్పంచ్ మురళి మోహన్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు నక్కా నారాయణ,మాజీ ఎంపిటిసి హరినాథ రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు ఆధిరెడ్డి , నారాయణ రెడ్డి, శంకర్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి , విశ్వనాథ రెడ్డి, రమేష్, కదిరి నరసింహులు, నారాయణ రెడ్డి, మల్లేపు బాబు,అన్నమయ్య జిల్లా విజిలెన్స్ అండ్ మనటరింగ్ కమిటీ సభ్యులు శివ శంకర్ చిట్లూరు వైసీపీ యువనాయకులు బాల్ రెడ్డి,శివ ,భూషణ్ , చిట్లురు ఒబులేసు, రామచంద్రపు బాబు, రామచంద్రపురం వెంకటరమణ, బాలిపోగు నాగరాజా, బాలిపోగు ఈశ్వరయ్య, సగినాల రాంప్రసద్, బాలిపోగు ఈశ్వరయ్య, ఉప్పలూరు వెంకటరమణ, పోసల చినప్ప, రామచంద్రపు వెంకటాద్రి, షేక్ ఇనెయతుల్లా, దండు హరినాథ, గుడి సిద్దయ్య, హసనాపురం శ్రీనివాసులు, హసనాపురం వెంకటేష్, బాలిపోగు సాంబశివ,మండల సోషియల్ మీడియా శ్రీధర్ రెడ్డి వైసిపి అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

# సమాజంలో ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని పెంపొందించుకోవాలి - అమ్మఒడి ఆశ్రమ నిర్వాహకులు పద్మనాభ నాయుడు



మదనపల్లె, మేజర్‌న్యూస్ : ప్రతి వ్యక్తి సేవాభావాన్ని పెంపొందించుకొని సమాజ అభివృద్ధికి పాటుపడాలని చిత్తూరు అమ్మఒడి ఆశ్రమ నిర్వాహకులు పద్మ నాభ నాయుడు పేర్కొన్నారు.బుధవారం ఆయన మదనపల్లిలోని బాల సదనం పాఠశాలను సందర్శించారు.గతంలో చిత్తూరులో తమ ఆశ్రమంలో మతి స్థిమితం లేని ఓ మహిళకు జన్మించిన శ్రీనిధి అనే బాలికను పది సంవత్స రాలుగా బాగోగులు చూస్తున్నారు.అంతేకాకుండా ఆ అమ్మాయికి విద్యా బుద్ధులు నేర్పించే దిశలో భాగంగా 2020 సంవత్సరం స్థానిక బాల సదనం నందు చేర్పించారు. అప్పటి నుండి ఆ అమ్మాయి ప్రతి పుట్టినరోజు ఆయన ఇక్కడికి వచ్చి ఆశీస్సులు అందించేవారు.ఈ నేపథ్యంలో బుధవారం శ్రీనిధి పుట్టినరోజు కార్యక్రమంలో పాల్గొని ఆ అమ్మాయి చేత కేక్ కట్ చేయించి ఆశీస్సులు అందించారు.ఈ కార్యక్రమంలో పద్మనాభనాయుడు దంపతులతో పాటు సాయి డ్రైవింగ్ స్కూల్ నిర్వాహకురాలు రేణుక, అనసూయ, ధాత్రి ఫౌండేషన్ నిర్వాహకురాలు స్వాతి,బాల సదనం స్కూల్ అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళ సాధికారిక సాధించడం ప్రభుత్వ లక్ష్యం



చిట్వేలి మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మహిళలను లక్షాధికారులు చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం అనేక రకాల సంక్షేమ కార్యక్రమాలు వారి పేర్లతోనే ప్రవేశపెట్టడం జరుగుతుంది డ్వాక్రా సంఘ సభ్యులకు ఆసరా ద్వారా మాఫీ సౌకర్యాన్ని కల్పించి చెప్పేలే మండలంలో నేడు మూడు కోట్ల 50 లక్షల రూపాయలు చెక్కును పంపిణీ చేయడం జరిగింది ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి కూడా చేయని విధంగా ప్రజలకు సహాయం చేయడంలో రికార్డ్ సృష్టించాడని అలాంటి వ్యక్తిని 2024వ సంవత్సరంలో తిరిగి ఆశీర్వదించండి అని ఎమ్మెల్యే డ్వాక్రా సంఘ సభ్యులను కోరారు. చిట్వేలి మండల కన్వీనర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టి కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ప్రతి కుటుంబము ప్రయోజనం పొందిందని ఎవరైనా ప్రయోజన పొందని వారు ఉండే అవకాశం లేదని లేనివారు రాని వారు ఎవరైనా ఉంటే అందుకు మండల నాయకులుగా తమ బాధ్యత వహిస్తామని ఇది జగనన్న ప్రభుత్వం గొప్పతనం అని అన్నారు .మండల వైసీపీ సీనియర్ నాయకులు ఎల్వి మోహన్ రెడ్డి మాట్లాడుతూ జగన్ ప్రజలకు చేసే మంచిని చూసి ప్రతిపక్షాలు ఈర్ష పడుతున్నాయని ప్రజలకు సేవ చేయడంలో రాజకీయ పార్టీలు పోటీ పడాలి కానీ మంచి చేసేటప్పుడు సపోర్ట్ చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు ఎంపీడీవో శేషం రాజు.,సర్పంచ్ ఈశ్వరయ్య, మండల ఎక్షమ్ నెంబర్ అన్వర్ బాషా ,చిట్వేలు సచివాలయ కన్వీనర్ హజరత్ రెడ్డి, తిమ్మాయపాలెం సర్పంచ్ బాలు ,బండారు గుండయ్య, ఏరియా కోఆర్డినేటర్, ఏపీఎం చంద్రకళ మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# లింగాల హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థుల ఫేర్ వెల్ డే సెలబ్రేషన్స్



లింగాల మేజర్ న్యూస్:- లింగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పాఠశాల పూర్వ విద్యార్థి, వైఎస్ఆర్సిపి నాయకులు పార్లమెంటరీ సెక్రటరీ సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆర్థిక సాయంతో 55 మంది విద్యార్థులకు పరీక్షాసామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాల నుండి లింగాల మండలంలో కనీసం ఒకరైనా సివిల్స్ సాధించి ఐఏఎస్ అధికారి కావాలనే నా కోరికఅని అన్నారు.అలాగే ఈ పాఠశాలకు నా సహకారాలు ఎప్పుడూ ఉంటాయని, 50 సంవత్సరాల కిందట తాను చదువుకున్న ఈ బడి , చదువులమ్మ ఒడి ఎన్నో మధురమైన జ్ఞాపకాలను తనకు మిగిల్చిందని, ముఖ్యమంత్రి జగనన్న ప్రారంభించిన విద్యాసంస్కరణలు త్వరలో మంచి ఫలితాలను తెస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అంతకుమునపు ఉపాధ్యాయులు, విద్యార్థులు సరస్వతి పూజ నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రత్యేక ప్రార్థనలు పూజలు నిర్వహించారు. తదనంతరం విద్యార్థులకు విందు భోజనం ఏర్పాటు చేశామన్నారు. లింగాల హై స్కూల్ హెడ్మాస్టర్ సాతుపాటి ప్రసాద్ మాట్లాడుతూపదవతరగతి విద్యార్థి జీవితంలో కీలక మల్లు పని అన్నారు.విద్యార్థి జీవితంలో పదవ తరగతి అత్యంత కీలకమైన దశ అని, ఈ వయసులో విద్యార్థులు చెడు దారి పట్టకుండా, క్రమశిక్షణ ,అంకిత భావం, పట్టుదలతో కృషి చేసి అద్భుతమైన ఫలితాలు సాధించాలని, పదవ తరగతిలో సాధించే మార్కులు భవిష్యత్తు ఉన్నత చదువులకు ఎంతగానో ఉపయోగపడతాయని, విద్యార్థులు అందరూ కష్టపడి చదివి వందశాతం ఫలితాలు సాధించాలని లింగాల హైస్కూల్ హెడ్మాస్టర్ సాతుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ ఎస్. ప్రసాద్, దివ్యాంగుల విద్యా సహాయకులు రఘునాథరెడ్డి, పాఠశాల పూర్వ విద్యార్థి సిద్ధప్ప, ఉపాధ్యాయులు రమేష్ రెడ్డి, కృష్ణమోహన్, సురేష్ రెడ్డి ,నీలిమ, రెహానా బేగం,రాజేశ్వరి,వెంకటేశ్వరి, బాబయ్య ,షరీఫ్, సీఆర్పీ జయచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలపై నేడు నిరసనలు జయప్రదం చేయండి

## వామపక్ష కార్మిక రైతు వ్యవసాయ కార్మిక సంఘాల నాయకుల పిలుపు




రాజంపేట మేజర్‌న్యూస్ : బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, కార్మికులు, కర్షకుల హక్కులను కాలరాస్తున్న, కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని సాగనంపాలని ఈనెల 14వ తేదీన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఈ రోజు రాజంపేట ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి ఈ సికిందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్మెస్ రాయుడు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దేవర బికేయంయు రాజంపేట నియోజకవర్గ కార్యదర్శి జి నరసింహులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. 2014 లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు పరచకుండా కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని వారు కేంద్ర ప్రభుత్వం పై ధ్వజ మెత్తారు ఒకవైపున పెట్రోల్ డీజిల్, గ్యాస్, ధరలను విపరీతంగా పెంచేసి, ప్రజల నెత్తిన భారాలు వేయడమే కాక, వ్యవసాయ, పారి శ్రామిక రంగాలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నిందన్నారు. అందులో భాగంగానే దేశ సంపదను అంబానీ, అదాని వంటి కార్పోరేట్ శక్తులకు కారు చౌకగా దోచిపెడుతుందని ఆయన విమర్శించారు. నరేంద్ర మోడీ పరిపాలనలో కార్పొరేట్ కంపెనీలకు రాయితీలు కల్పించిన నరేంద్ర మోడీ రైతులు, వ్యవసాయ కార్మికులు, అసంఘటిత కార్మికుల హక్కులను కాల రాశారని ఆయన మండిపడ్డారు. అదా నీ అంబానీలను కుబేరులను చేసి, రైతులను వ్యవసాయ కార్మికులను అప్పులు పాలు చేశారని ఆయన విమర్శించారు. అంతేకాకుండా వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకే మూడు నల్ల చట్టాలు తీసుకువచ్చారని అన్నారు. అదేవిధంగా కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను, నాలుగు లేబర్ కోడ్ లు గా మార్చారన్నారు. అంతేకాకుండా భారత రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ, ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతున్నారని అన్నారు. నిరంకుశ పరిపాలన సాగిస్తున్న కేంద్ర బిజెపి, నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. బిజెపి ప్రభుత్వాన్ని గద్దించేందుకు అన్ని వర్గాల ప్రజలు ఏకం అవ్వాలని అన్నారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సుల మేరకు అన్ని పంటలకు సీటు 50 శాతం ప్రకారం మద్దతు ధరల చట్టం చేయాలని, కేరళ రాష్ట్ర విధానాన్ని అమలు చేయాలని అన్నారు.ఈ కార్య క్రమంలో ఏఐటియుసి నాయకులు నాగేశ్వరావ జి గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూకబ్జాదారుల నుంచి భూములను స్వాధీనం చేసుకోవాలి

## -పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి -వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



బద్వేలు మేజర్‌న్యూస్: బద్వేలు, గోపవరం అట్లూరు మండలాల సంబంధించి ప్రభుత్వ భూములను విస్తారంగా ఉన్నాయి భూములను స్వాధీనం చేసుకొని పేదలకు ఇళ్ల స్థలాలు సాగుభూములకు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా అన్వేష్ ఉపాధ్యక్షులు వెంకటేష్ డిమాండ్ చేశారు బుధవారం ఉదయం మార్కెట్ యార్డు నుంచి బద్వేలు తాసిల్దార్ కార్యాలయం వరకు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వందలాదిమంది పేదలు ర్యాలీగా వచ్చి ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ బద్వేల్ గోపవరం మండలాలు ప్రభుత్వ భూములు ఇస్తారంగా ఉన్నాయి విలువైన భూములను దొంగ పట్టాలు దొంగ పాసుబుక్కులు ఆన్లైన్లో చేయించుకొని కొంతమంది కోట్ల రూపాయలకు సొమ్ము చేసుకునే దానికి ప్రయత్నం చేస్తున్నారు అదేవిధంగా వన్ బి అడంగల్ దొంగ పేర్లతో రికార్డులో పేర్లు ఎక్కించుకొని ప్రభుత్వ భూములు పై జెసిబి లు పెట్టి సదును చేసుకుంటూ ఉండగా అధికారులు మాత్రం చూసి చూడనట్టుగా ఉంటూ కబ్జాదారులను హెచ్చరిక చేయకుండా పేదలు మాత్రం మూడు సెంట్లు ఇంటి స్థలం కావాలని అడిగితే మాత్రం సెంటు భూమి లేదంటూ కొన్ని నెలలుగా రెవెన్యూ అధికారులు అధికారులు తిప్పుకుంటూ ఉండగా గతం వారం నుంచి వ్యవసాయ కార్మికులు ఉపాధి కార్మికులు పేద రైతులు పేద కూలీలు మధ్యతరగతి కుటుంబాలు వందలాదిమంది ఇంటి స్థలాల కోసం సి.కొత్తపల్లి పొలం సర్వే నెంబర్లలో ఇంటి స్థలాలు కొరకు గుడిసెలు వేసుకుని ఉండగా ఆ భూములపైన కొంతమంది దళారీ వ్యవస్థలు భూ కబ్జాదారులు ఆక్రమించుకోవడానికి గుడిసెలు వద్దకు వచ్చి దౌర్జన్యం చేస్తూ పేదలను భయాందోళన గురిచేస్తూ బెదిరించడం మాకు పట్టాలు పాసుబుక్కులు వన్ బి అడంగల్ ఉన్నాయి అంటూ బ్లాక్ మెయిల్ చేస్తూ ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు వీళ్ళ అందరి పైన విచారించి సీ.కొత్తపల్లి పొలం పి.పి.కుంట ఉన్నటువంటి పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి ప్రభుత్వ భూములలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రభుత్వ భూములను కాపాడాలని బద్వేల్ ఎమ్మార్వో కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు పి.వి. రమణ జి.జయరాజు దుర్గమ్మ,రామసుబ్బమ్మ తిరుపాలు,రాంబాబు కదిరయ్య,లక్ష్మీనరసింహ ఆవాజ్ జిల్లా అధ్యక్షులు పి.చాంద్ భాష తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ.. సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే





మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరులో అర్హులైన వారందరికీ.సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి పేర్కొన్నారు. మైదుకూరులో గొల్లపల్లి దళిత వాడలో విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు లేవని, సిమెంట్ రోడ్డు లేవని ఎమ్మెల్యేకు విన్నవించుకున్న ప్రజలు,విద్యుత్ స్తంభాల కొరకు కరెంటు ఏ. ఈ, వినతిపత్రం సమర్పించిన స్పందించలేదని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని నిమ్మకాయల గొల్లపల్లె గ్రామంలో ఎమ్మెల్యే రఘురాం రెడ్డి ఇంటింటి విషయాలు తెలుసుకుంటూ గొల్లపల్లి ప్రజలతో మాట్లాడుతూ మంచి మంచి పథకాలు అమలు చేస్తున్న మన ముఖ్యమంత్రి నీ మంచి మనస్సుతో నిండు దీవెనలు అందించాలి ఇచ్చిన మాట ప్రకారం ప్రతి కుటుంబానికి అండగా నిలిచిన మన జగనన్న ప్రభుత్వంగడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలోమైదుకూరు శాసనసభ్యులుశెట్టిపల్లె రఘురామిరెడ్డి మైదుకూరు నియోజకవర్గ వై.యస్.ఆర్.సిపి సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో భాగంగా.మైదుకూరు మునిసిపాలిటీ పరిధిలోని (20వ వార్డులోని "గొల్లపల్లి" గ్రామంలో) గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే . అనంతరం ఆయన పలు వీధులు, ప్రాంతాల్లోని నివాసాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ప్రజలు, అభిమానులు, గ్రామ ప్రజానీకం, మహిళలు పూలమాలలతో, బాణసంచాతో ఘనంగా, పెద్ద ఎత్తున సాదర స్వాగతం పలకగా... అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. స్థానిక నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించి, వార్డు లోని అన్ని ఇళ్లకు తిరుగుతూ కుటుంబాలను కలుసుకోవడంతో పాటు, వారు పొందుతున్న లబ్ది సమాచారంతో కూడిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్ను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రతి కుటుంబానికి మన ముఖ్య మంత్రి చెప్పిన మాట ప్రకారం అందరికి లబ్ది చేకూరిందని ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా పలువురు తమ సమస్యలను వీధులలో ఇప్పటికి సిమెంట్ రోడ్డు లేవని, విద్యుత్ స్తంభాలు లేవని, విద్యుత్ దీపాలు లేవు అని, విద్యుస్తంభాలు కొరకు కరపత్రం సమర్పించిన మైదుకూరు కరెంటు ఏ.ఈ గారికి ఎంత మొర పెట్టుకున్న పలుకడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా. వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మైదుకూరు మునిసిపాలిటీ కౌన్సిలర్ లు,వై.యస్.ఆర్.సిపి నాయకులు, కార్యకర్తలు , సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మార్కులు ఒక్కటే.. ప్రామాణికం కాదు

### ఎంఇఓ జాఫర్ సాదిక్




వేంపల్లె, మేజర్‌న్యూస్: విద్యార్థి తన జీవితంలో మార్కులు ఒక్కటే ప్రామాణికం కాదని, తన జ్ఞానం ద్వారా సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని ఎంఇఓజాఫర్ సాదిక్ తెలిపారు. బుధవారం స్థానిక ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశాలిచ్చారు. ఒక లక్ష్య సాధనకు కృషి చేయాలని, కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం రిటైర్డ్ ఎంఇఓ వీరారెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులకు అందుబాటు ఫీజులతో కరస్పాండెంట్ రమణారెడ్డి సేవలు ప్రశంసనియమన్నారు. జిల్లాలో అత్యుత్తమ ర్యాంకులు సాధించాలని విద్యార్థులను సూచించారు. అలాగే ఎంఇఓ-2 స్టాలిన్ మాట్లాడుతూ క్రమశిక్షణ ప్రధాన అంశమని, క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. కరస్పాండెంట్ రమణారెడ్డి మాట్లాడుతూ కుటుంబ నేపథ్యం ఏదైనా చదువు కోవడం ద్వారానే విద్యార్థులు తమ జీవిత గమనాన్ని మార్చుకోగలరని వివరించారు. అంతేకాకుండా పాఠశాల వ్యవస్థాపకులు జీ.కృష్ణారెడ్డి టెన్త్ పరీక్షలు రాసే క్రమంలో విద్యార్థులు పాటించాల్సిన మెళకువలపై చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వైసిపి పార్టీ పైనే ప్రజల ఆదరణ

### సర్పంచ్ వరలక్ష్మి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సాగిన ప్రచారం



రాజుపాళెంమేజర్ న్యూస్: ప్రజలకు మేలు చేసిన జగనన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపైనే ప్రజల ఆదరణ ఉందని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే సోదరుడు రాచమల్లు కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం మండల పరిధిలోని గాదె గూడూరు గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ పోలా వరలక్ష్మి, వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా గ్రామం ప్రారంభంలో ఉన్న దర్గాకు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి కిరణ్ కుమార్ రెడ్డి భూమి పూజ చేశారు. అనంతరం ఇంటింటి ప్రచారంలో కిరణ్ కుమార్ రెడ్డి తో పాటు తనయుడు రాచమల్లు రాఘవేంద్ర రెడ్డి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శివ ప్రసాద్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి అవినాష్ రెడ్డి లను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ప్రచారంలో ముందుకు సాగారు వారికి గాదెగూడూరు గ్రామంలో వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. ఈ ప్రచార కార్యక్రమంలో ఉప ఎంపీపీ నారాయణరెడ్డి, మండల కన్వీనర్ రాజారాం, రెడ్డి సచివాలయం కన్వీనర్ శేఖర్ రెడ్డి, మండల వైసీపీ నాయకులు రమణారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, బలరామిరెడ్డి, శివ శంకర్ రెడ్డి, జ్ఞానానందం తదితరులు పాల్గొన్నారు

## ప్రజల దహార్తి తీర్చడమే లక్ష్యం

### విజయసాగర్ రెడ్డి



వీరబల్లి, మేజర్‌న్యూస్ : ప్రజల దాహార్తి తీర్చడమే తమ ప్రభుత్వం యొక్క ప్రథమ ప్రాధాన్యమని రాజంపేట నియోజకవర్గ వైసీపీ నేత గాలివీటి విజయసాగర్ రెడ్డి అన్నారు. వీరబల్లి,సుండుపల్లి మండలాల్లోని 10 గ్రామాలకు తాగునీటి సౌకర్యం కల్పించడానికి ఎంపీ లాడ్స్ కింద రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఈ రెండు మండలాలకు సంబంధించి 16 లక్షల 87 వేల రూపాయలు మంజూరు చేసుకొచ్చినట్లు వారు తెలిపారు. తాము అడగగానే నిధులు మంజూరు చేసిన మిథున్ రెడ్డి కి విజయ సాగర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నిధులను ఉపయోగించి సుండుపల్లె మండలంలో జంగంపల్లి కి పైప్ లైన్, కొనక వారి పల్లికి పైప్ లైన్ ,మన్యం వారి పల్లి మంగళపల్లి దిగువ నాయుని వారి పల్లి కొండల తూర్పులలో బోర్వెల్ వేయనున్నట్లు వారు తెలియజేశారు. అలాగే వీరబల్లి మండలానికి సంబంధించి తాటి గుంట పల్లి పంచాయతీకి చెందిన కొత్తపల్లికి వీరబల్లి పంచాయతీలోని గొడ్డిళ్లవారిపల్లి ,ఈడిగపల్లి మరియు గడికోట పంచాయతీలోని పెద్ద హరిజనవాడలకు బోర్వెల్ వేయనున్నట్లు వారు తెలియజేశారు.తమ తాగునీటి సమస్య ను తీర్చడానికి తక్షణం స్పందించిన విజయసాగర్ రెడ్డి(మదన్ రెడ్డి) ని ప్రజలు అభినందిస్తున్నారు.

## విద్యుత్ అధికారులరా ఒకసారి ఇలా చూడండి



ఖాజీపేట. మేజర్‌న్యూస్: ఖాజీపేట మండల పరిధిలోని విద్యుత్ అధికారులు పనితీరు సరిగా లేదని పలు చోట్ల విద్యుత్ స్తంభాలు నేలకొరిగిన విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. గతవారం రోజు క్రిందట సుంకేసుల - శంకరయ్య కోట్టాల గ్రామాలకు మధ్యలో రోడ్డు పక్కనే గల11కేవీ స్తంభం విరిగిపడి వారం రోజులు గడుస్తున్నా అధికారులు పట్టించుకోలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. స్తంభం విరిగడంతో విద్యుత్ తీగలు చెట్లపై వేలాడుతు ప్రమాదకరంగా కనిపిస్తున్నాయి. విద్యుత్ స్తంభం రోడ్డు పై పడితే కమలాపురం - ఖాజీపేట రహదారిపై ప్రయాణించే వాహన దారులకు ముఖ్యంగా పొలాల్లో తిరిగి రైతులకు ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుకుంటున్నారు.

## కేజీబీవీలో విద్యార్థుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం...

ములకలచెరువు, మేజర్‌న్యూస్ : ములకలచెరువు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో 2024- 2025 విద్యా సంవత్సరానికి సంబంధించి 6వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు ఈ నెల12 నుంచి ఏప్రిల్ 1 వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ కె.శిల్ప తెలిపారు. వీటితో పాటు 7,8,9 తరగతుల్లో మిగిలిన సీట్లు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు అని అన్నారు.ఇంటర్మీడియట్ సిఎస్ఈ ఉంటాయన్నారు.అనాథలు, బడి బయటి చిన్నారులు, పేద ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ దరిద్రేఖకు దిగువన జీవిస్తున్న బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలిని విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఫోక్సో చట్టంపై అవగాహన సదస్సు



రాజంపేట, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ లా గ్రాడ్యుయేషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజంపేట బాలుకున్నంత పాఠశాల నందు 8,9, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పోక్సో అవగాహన కల్పించారు. అలాగే 100 మంది విద్యార్థులకు ఎగ్జామినేషన్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయురాలు జయలక్ష్మి మాట్లాడుతూ పిల్లల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, చట్టాలను ఉపయోగించి రక్షణ పొందాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అసోసియేషన్ ప్రెసిడెంట్ హరికృష్ణ విద్యార్థులకు ఫోక్సో చట్టం గురించి, ఫోక్సో చట్టం పిల్లలకి ఎలా రక్షణ కల్పిస్తుందో వివరించి అవగాహన కల్పించారు. అలాగే విద్యార్థులు అడిగిన సందేహాలను తీర్చి హక్కుల కోసం పోరాడాలని సూచించారు. రావో పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణుల వ్వాళని ఆకాంక్షిస్తూ పరీక్ష కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ లా గ్రాడ్యుయేషన్ అసోసియేషన్ కోశాధికారి భాస్కర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ప్రదీప్, మనోజ్ ,రవి కిషోర్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# వచ్చేది మళ్లీ వైసీపీ ప్రభుత్వమే





## జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి ని చేసేంతవరకు మేమంతా సిద్ధం

## ప్రతి వార్డులో ముమ్మరంగా వైసిపి శ్రేణుల ప్రచారం

## పులివెందుల లో ఘనస్వాగతం పలుకుతున్న ప్రజానీకం

## మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి

పులివెందుల- మేజర్‌న్యూస్: మళ్లీ మరోసారి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిని చేసేంతవరకు అలుపెరగని పోరాటంతో ప్రతి వార్డులో ముమ్మరంగా ప్రచారాన్ని నిర్వహిస్తున్న వైసీపీ శ్రేణులకు పులివెందులలో ప్రతి వార్డులో ఘన స్వాగతం పలుకుతూ మళ్లీ వచ్చేది వైసీపీ ప్రభుత్వమే అంటూ పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు పేర్కొన్నారు. వీటిలో భాగంగా బుధవారం వైకాపా పార్టీ ఆదేశాల మేరకు పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి సూచనలు సలహాల మేరకు మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి మరియు వైసీపీ కౌన్సిలర్లు కార్యకర్తల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా 16వ వార్డు కౌన్సిలర్ వరప్రసాద్, 22 వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న 20వ వార్డు కౌన్సిలర్ శ్యామల , 21 వ వార్డు కౌన్సిలర్ కోడి రమణ, 2 వార్డు కౌన్సిలర్ మిట్ట గంగా లక్ష్మి,30 వార్డు కౌన్సిలర్ షాహిదా, 8వ వార్డు కౌన్సిలర్ గంగుల శైలజ, 4 వ వార్డు కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్, 15వ వార్డు కౌన్సిలర్ పురుషోత్తం డేనియల్, 26వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న , 28వ వార్డు కౌన్సిలర్ గుల్జార్ బేగం ,రాజా రెడ్డి కాలనీ వైకాపా శ్రేణుడు కుళ్లాయప్ప, సూరి, పులివెందులలోని అన్ని వార్డుల ఆయా కౌన్సిలర్లు లతో నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డిలు మాట్లాడుతూ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందని, వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన నవరత్నాలు పథకాలకు రాష్ట్రవ్యాప్తంగా మంచి ఆదరణ లభించిందని, జగన్ సంక్షేమ పథకాల వల్ల అర్హత కలిగిన ప్రతి కుటుంబము లబ్ధి పొందిందని, రైతులు, మహిళలు, ఉద్యోగ ఉపాధ్యాయులు, కార్మికులు, కర్షకులు, వ్యాపారులు ఇలా అన్ని వర్గాల వారికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేయూత అందిస్తున్నారని, దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని విధంగా వైయస్ జగన్ సంక్షేమ పథకాలు అమలు చేయడం, అవి పూర్తిగా విజయం సాధించడం గొప్ప విషయం అని, రాగల సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్ తో పాటు కడప ఎంపీగా అవినాష్ రెడ్డిని మరోసారి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జగన్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలన్నా ఆకాంక్ష రాష్ట్రవ్యాప్తంగా బలంగా ఉందన్నారు. రాబోవు ఎన్నికల్లో ప్రజల ఆకాంక్ష తప్పక నెరవేరుతుందని ఈ సందర్భంగా మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి తెలిపారు ,ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ చంద్రమౌళి, జె సి ఎస్ ఇంచార్జ్ చంద్రమౌళి, సచివాలయ కన్వీనర్లు, నిరంజన్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, మాధవ్, పోస్టల్ బాలయ్య, భాషా, సచివాలయ వెల్ఫేర్ సెక్రెటరీ శరత్ బాబు, వాలంటరీ రాధా, మున్సిపల్ మాజీ చైర్మన్ రుక్మిణి, జయప్రకాష్, గ్రూప్ ఆఫ్ టెంపుల్ చైర్మన్ సుదీకర్ రెడ్డి, అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, బలిజ సంఘం ప్రెసిడెంట్ గూడూరు ప్రసాద్, పద్మనాభ రెడ్డి, తోటంశెట్టి హరి, చాకలిటి శ్రీనివాసులు, సాయి, సోపాల వీర, సర్వేశ్వర్, పవన్ కుమార్, శివయ్య ,వెంకటేష్, యార్వ వెంకటసుబ్బయ్య, వైసిపి కార్యకర్తలు నర్సారెడ్డి, మధు, వెంకటస్వామి, సుమిత్ర, మహేష్, సలీం బాబు, యోహాన్, శీను, అంబపల్లి అంజి, తదితర నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా ఎన్నికల ప్రచారంలో తదితరులు పాల్గొన్నారు.





# ఆత్మవిశ్వాసంతోనే అద్భుత ఫలితాలు

## -విద్యార్థుల మేధాశక్తికి పదవ తరగతి మొదటి మెట్టు

## -వీడ్కోలు సమావేశంలో ప్రధానోపాధ్యాయులు ఎం.ఉమాకాంత్




బద్వేలు మేజర్‌న్యూస్: విద్యార్థులు ఆత్మవిశ్వాసం తోనే అద్భుత ఫలితాలు సాధించగలరని చిన్నకేశంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ఉమాకాంత్ పేర్కొన్నారు. బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని చిన్నకేశంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.ఉమాకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక బద్దంగా చదివితే అద్భుత ఫలితాలు సాధ్యమని, ప్రణాళికతోనే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఒత్తిడికి గురి కాకుండా చదవాలన్నారు. విద్యార్థుల మేధాశక్తికి పదవ తరగతి తొలిమెట్టు అని పేర్కొన్నారు,దేశ భవిష్యత్తు విద్యార్థులపైనే ఉందని ఆయన తెలియజేశారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే ఇప్పటి నుండే కష్టపడి చదవాలన్నారు. విద్యతోపాటు ప్రతివిద్యార్థికి క్రమశిక్షణ కూడా చాలా ముఖ్యమన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యతోనే ఉజ్వల భవిష్యత్తును పొందుతారని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు ఎ.వి.రమణయ్య, ఆర్.రామసుబ్బయ్యలు మాట్లాడుతూ విద్యార్థులు నిజజీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలంటే కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు.విద్యార్థి సర్వతోముఖాభివృద్ధిని సాధించాలన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. ప్రతి విద్యార్థి సామాజిక సేవా భావం కలిగి ఉండాలని పిలుపునిచ్చారు.పదవ తరగతి పరీక్షలో ఉత్తమ ఫలితాలను సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు.చిన్నకేశంపల్లె ఉన్నత పాఠశాల పదవ తరగతి ఫలితాల్లో జిల్లాలోనే ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందన్నారు.ఆస్థానాన్ని అలాగే కొనసాగించాలని విద్యార్థులను కోరారు. అనంతరం నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు,అలరించాయి ఈ కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ సెక్రటరీ మాదన విజయకుమార్, విద్యా కమిటీ చైర్మన్ కె.గోపమ్మ, ఉపాధ్యాయులు ఆర్.వెంకటసుబ్బయ్య, టి.పెంచలయ్య, టి.వి.సుబ్బారావు, పి.సుబ్బరాయుడు, ఎస్.వరలక్ష్మి, వై.రామ్మోహన్,ఎస్.గౌస్ బాషా, కె.గంగయ్య, ఎన్.సురేష్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాల లో ఫ్యామిలీ ఫెస్ట్



రాజంపేట మేజర్ న్యూస్: రాజంపేట పట్టణంలోని బుదవారం శ్రీ చైతన్య పాఠశాలలో ఫ్యామిలీ ఫెస్ట్ కార్యక్రమం ఘనంగా జరిగింది. విద్యార్థులకు కుటుంబ బాధ్యతలు, గౌరవ మర్యాదలు , నైతిక విలువలు ,కుటుంబ కష్ట నష్టాలు గురించి ఎలా ఉండాలో తెలియచెప్పే నాటి విధానం పై సమగ్ర పరిశీలన పై విద్యార్థులకు అవగాహన కల్పించామని ప్రిన్సిపల్ ఆకేపాటి సుధాకర్ రెడ్డి తెలిపారు. విద్యార్థినీ ,విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమం లో పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# చెన్నై టెక్నాలతో ఇల్లు పక్కకు మార్పు...



ములకల చెరువు, మేజర్‌న్యూస్: ములకల చెరువు మండలం, బురకాయల కోట పంచాయతీ, మార్కీరివారి పల్లికి చెందిన బలక రామకృష్ణరెడ్డి బుర కాయలకోట సమీపంలో రూ. కోటి ఖర్చు చేసి ఇంటిని నిర్మించారు. రోడ్డు పనులు విస్తరణలో భాగంగా ఇళ్లు కోల్పోతుండడంతో ప్రభుత్వం నుంచి రూ.84.90 లక్షలు నష్టపరిహారం వచ్చినట్లు రామకృష్ణరెడ్డి తెలిపారు. ఇళ్లు తొలగించేందుకు కొంత సమయం తీసుకొని జాకీల ద్వారా ఇళ్లును పక్కన పెట్టేందుకు పలువురు నుంచి సలహాలు సూచనలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ తరుణంలో చెన్నైకి చెందిన జెజె బిల్డింగ్ లిఫ్టింగ్, సిఫ్టింగ్ సంస్థ యాజమానికి రూ.15లక్షలకు కాంట్రాక్ట్ ఇచ్చినట్లు తెలిపారు. ఇందులో భాగంగా 10 రోజులుగా కాంట్రాక్ట్ సిబ్బంది ఇంటిని బుధవారం నాటికి 6 మీటర్లు పక్కకు జరిపారు.ఆ కుటుంబం ఎంతో ఉన్నత ఆశయంతో ఇంటిని నిర్మించుకుంది. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ఆ ఇంటిని వదులుకోవాల్సి వస్తుందని పరిస్థితుల్లో నూతన టెక్నాలజీతో జాకీల సాయంతో ఇల్లును పక్కకు జరిపే దృశ్యాలు చూపరులను కనువిందు చేశాయి.

# పదవ తరగతి విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ



బద్వేలు మేజర్‌న్యూస్: బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని చిన్నకేశంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు మాదన విజయకుమార్ పాఠశాలలో నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో పదవ తరగతి విద్యార్థులకు విద్యాసామాగ్రి అందజేశారు.ఈ సందర్భంగా మాదన విజయకుమార్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధన కోసం విద్యార్థులు ఒత్తిడి లేకుండా ప్రణాళికాబద్ధంగా చదవాలని సూచించారు. ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని ఆయన పేర్కొన్నారు. మంచి వాతావరణంలో ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు రాయాలన్నారు. పరీక్షల సమయంలో ఒత్తిడికి గురి కాకుండా ఆరోగ్యం మెలుకువలను పాటించాలని ఆయన సూచించారు.విద్యార్థులు శ్రద్ధతో చదువుకునే విధంగా వారి తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాలని కోరారు. విద్యార్థులు చదువుకున్న పాఠశాలకు, ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు కష్టపడి చదివి మంచి పేరు తీసుకురావాలన్నారు. తమకు పరీక్షలకు అవసరమైన విద్యా సామాగ్రిని తెలుగు ఉపాధ్యాయులు అందజేయడం పట్ల విద్యార్థులు హర్షాన్ని వ్యక్తం చేశారు. తెలుగు ఉపాధ్యాయులు మాదన విజయ కుమార్ ప్రతి సంవత్సరం పదవ తరగతి విద్యార్థులకు విద్య సామాగ్రిని అందజేస్తూ, విద్యార్థులకు స్ఫూర్తి నింపుతున్నారు.

## యువతను ప్రోత్సహిస్తున్న డాక్టర్ నవజ్యోత్ రెడ్డి



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : పిల్లలను ప్రతి తల్లిదండ్రులు ప్రోత్సహిస్తూ ఉంటారు. మరి కొంతమంది నాయకులు, ఇష్టమైన వారిని, వారి ఉన్నతి కోసము ప్రోత్సహిస్తూ ఉంటారు. అలానే వృత్తిపరంగా డాక్టర్ అయినా ప్రజలకు మరింత సేవ చేయాలని ఉద్దేశంతో రాజకీయపరంగా కూడా ఎదుగుతున్న డాక్టర్ నవజ్యోత్ రెడ్డి, వారి చుట్టూ ఉన్న వారికి ఇష్టమైన, ఎంచుకున్న బాటలోనే ఉన్నతి సాధించాలని ప్రోత్సహిస్తూ, వారికి కావలసిన సదుపాయలకు ( పరికరాలు) కూడా తన బాధ్యతగా అందిస్తూ ప్రోత్సహిస్తూ వస్తున్నాడు. బుధవారం చిలమకూరు గ్రామంలో కమల్ కాంప్లెక్స్ లోసురేష్ నూతనంగా ఏర్పాటు చేసుకున్న ఫోటో స్టూడియోను ప్రారంభించారు. ప్రతి ఒక్క యువత చెడు మార్గాన్ని ఎంచుకోకుండా తల్లిదండ్రులకు, తిరుగుతున్న స్నేహితులకు చెడ్డపేరు తేకుండా, ప్రతి ఒక్కరు కూడా మంచి మార్గం ఎంచుకోవాలని, చిన్న ప్రయత్నంలో ప్రారంభించి, మార్పు చేయడం అంటే విపరీతమైన పని చేయడం కాదని, యువత చెడు మార్గాన్ని ఎంచుకోవడం కాదని, మంచి ఆలోచనతో చిన్న పని చేసిన సరిపోతుందని,తాను కూడా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అనుగుణంగానే యువతను ప్రోత్సహిస్తూ వస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఫోటో స్టూడియో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు సుధాకర్, అంజిబాబు, కుమార్,విష్ణు, జమాల్ తదితరులు పాల్గొన్నారు.

## సత్వర పరిష్కారం కోసమే జాతీయ లోక్ అదాలత్

**జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస కళ్యాణ్**



సిద్ధవటం, మేజర్‌న్యూస్ : సిద్ధవటం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు బుధవారం జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస కళ్యాణ్ మాట్లాడుతూ మార్చి 16వ తేదీన సిద్ధవటం కోర్టు నందు జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం జరుగుతుందనీ కనుక దీర్ఘకాలిక సివిల్ మరియు క్రిమినల్ కేసులు సత్వర పరిష్కారం కోసం కక్షిదారులు మీ లాయర్లతో సంప్రదించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస కళ్యాణ్ అన్నారు. అన్ని రకాల ఆమోగ్యమైన కేసులు పరిష్కారం చేసుకోవాలని తెలియజేశారు.

## పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సభ

**విద్యార్థులు ఉన్నత ఫలితాలు సాధించాలి**

**ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు**



సిద్ధవటం, మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన సిద్ధవటం జిల్లా పరిషత్ హై స్కూల్లో హెడ్మాస్టర్ శ్రీరాములు అధ్యక్షతన బుధవారం10 వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు వీడ్కోలు సభ ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, విద్యార్థినీలు ఉత్తీర్ణత అయ్యే విధంగా ఉపాధ్యాయులు చేసిన కృషి మరువలేనిదని, మండలంలో జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యా రంగంలో పెను మార్పులు వచ్చే విధంగా పేరు ప్రఖ్యాతలు తీసుకొని రావాలని విద్యార్థులు ఉద్దేశించి ఆయన తెలియజేశారు.మండల విద్యాశాఖ అధికారి శంకరయ్య కృషి మరవలేనిది అని అన్నారు. జరగబోయే ఎగ్జామ్స్ సెంటర్లకు ప్రతి ఒక్కరూ ముందుగా చేరుకోవాలని ఎండ తీవ్రత ఎక్కువగా ఉంది కాబట్టి ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని హెడ్మాస్టర్ శ్రీరాములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ మునిస్వామి, ఉపాధ్యాయులు, రామలింగరాజు, దత్తాత్రేయ రాజు, సి వెంకటసుబ్బయ్య, కెవి సుబ్బారెడ్డి, శ్రీహరి, రామమూర్తి, జలజాక్షి, సునీత, తదితర ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు విద్యార్థులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఘనంగా తొలి తెలుగు మహిళ కవయిత్రి శ్రీమొల్ల మాంబ జయంతి

**కుమ్మర శాలివాహన సంఘం జిల్లా అధ్యక్షులు గోవింద రాజులు.**



మదనపల్లి, మేజర్‌న్యూస్ : వాల్మీకి రచించిన రామాయణం సంస్కృతం నుండి తెలుగులోకి ఐదు రోజుల్లో అందరికీ అర్థమయ్యే విధంగా రచించిన తొలి తెలుగు మహిళ కవయిత్రి శ్రీ కుమ్మర్ల మొల్ల మాంబ అని అన్నమయ్య జిల్లా కుమ్మర శాలివాహన సంఘం జిల్లా అధ్యక్షులు గోవింద రాజులు తెలిపారు. బుధవారం తొలి తెలుగు మహిళ కవయిత్రి శ్రీ కుమ్మర్ల మొల్ల మాంబ 583 వ జయంతి ని పురస్కరించుకొని స్థానిక సొసైటీ కాలనీ లో మదనపల్లి డివిజన్ కుమ్మర శాలివాహన సంఘం ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షులు ఎం. రామ్మూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశానికి జిల్లా అధ్యక్షులు గోవింద రాజులు ముఖ్య అతిధిగా హాజరై ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పిస్తు, మొల్ల మాంబ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గోవింద రాజులు మాట్లాడుతూ కవయిత్రి మొల్ల మాంబ గోప్పతనాన్ని వివరించారు. ఆమె కీర్తి ని మరింత గా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని ఆకాంక్షించారు. కుమ్మరి కులం లో జన్మించిన మొల్ల మాంబ, 15వ శతాబ్దంలో రచించిన మొల్ల రామాయణం ఎంతో ప్రసిద్ధి చెందిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో రంగప్ప చెంబకూరి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## జపనీస్ భాష అభ్యాసానికి దరఖాస్తుల ఆహ్వానం

పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జపాన్ దేశం లోని ఆసుపత్రులలో కేర్ టేకర్స్ గా పనిచేసేందుకు అర్హులైన ఏఎన్ఎం, జిఎన్ఎం, బీఎస్సీ నర్సింగ్ పూర్తి చేసిన యువతి యువకులకు జపనీస్ భాష నేర్పించేందుకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నామని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి దాసరి నాగార్జున ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణను బెంగుళూరు నవీస్ హెచ్ఆర్ సెంటర్ లో భోజన మరియు వసతితో ఆరు నెలలపాటు అందిస్తున్నారు. కోర్స్ ఫీజు 3,50,000 రూపాయలు ఉంటుందన్నారు. దానిలో 25వేలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఇస్తుందని, మిగిలిన మూడు లక్షల 25 వేలు శిక్షణ పొందే అభ్యర్థులు మూడు దశల లో చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. 6 నెలల శిక్షణ అనంతరం జపాన్ లోని ఆసుపత్రులలో పనిచేయాల్సి ఉంటుందన్నారు. నెలకు 1,10,000 నుంచి 1,40,000 రూపాయల వరకు జీతం ఇస్తారని ఆయన తెలిపారు. ఆసక్తి గల 32 ఏళ్లలోపు యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముందుగా వెబ్ సైట్ లో నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు 9182869733 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని ఆయన కోరారు.

## సంక్షేమ ఫలాలు అందిస్తున్న ప్రభుత్వానికి సహకరించండి

**ఇంటింటా ప్రచారంలో సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి**



పులివెందుల మేజర్‌న్యూస్ : పేద ప్రజల సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి అండగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ కోడి రమణ పేర్కొన్నారు. బుధవారం పులివెందుల పట్టణ పరిధిలో ఎస్బిఐ కాలనీ 21వ వార్డు పరిధిలోని కౌన్సిలర్ల ,బూత్ కమిటీ సభ్యుల, జెసిఎస్ కన్వీనర్ల, గృహసారుల, ఆధ్వర్యంలో గంగాధర్ రెడ్డి ఇంటింట ప్రచారాన్ని నిర్వహించా రు. వాటిలో భాగంగా పులివెందుల పట్టణ పరిధి లోని వార్డులను సంబంధిత కౌన్సిలర్లతో సమన్వయపరచుకొని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్ష నేతగా జగన్మోహన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్ర ప్రజల కష్టనష్టాల ను తెలుసుకొని వాటి నివారణ మార్గంగా నవరత్నాలు రూపొందించి, అధికారంలోకి వచ్చిన వెంటనే మేనిఫెస్టోను ఒక భగవద్గీతగా భావించి వాటి అమలుకు ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా వెనకడుగు వేయకుండా వాటిని అమలు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలతో అటు సంక్షేమాన్ని ఇటు అభివృద్ధిని సమపాలనలో నడిపించామన్నారు. రానున్న కాలంలో సంక్షేమం కొనసాగాలి అంటే మరోసారి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైకాపా పార్టీకి తమ విలువైన ఓటును వేసి జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## విశాఖ ఉక్కు పరిరక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యం

**డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి**



వేంపల్లె, మేజర్‌న్యూస్: విశాఖ ఉక్కు కర్మాగారం పరిరక్షణ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఏపిసిసి మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పై కక్ష్య కట్టిందన్నారు. ఆ పార్టీ ప్రాపకం కోసం ప్రాంతీయ పార్టీలైన టిడిపి, జనసేన, వైకాపాలు ప్రాకులాడడం శోచనీయమన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కుగా ఎన్నో పోరాటాలనంతరం సాధించుకున్నదన్నారు. ఆత్మగౌరవానికి, ఆత్మభిమానానికి, పోరాట స్ఫూర్తికి, త్యాగనిరతికి ప్రతీకలన్నారు. అలాగే విశాఖ ఉక్కు కాంగ్రెస్ మానస పుత్రిక, 1971 జనవరి 20న మాజీ ప్రధాని ఇందిరాగాంధీ శంఖుస్థాపన చేశారన్నారు. కానీ మోడీ ప్రభుత్వం విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేసే ప్రయత్నం చేయడం గర్హనీయమన్నారు. చింతామణి నాటకంలో భవానీ శంకర్ పాట గుర్తుకొస్తోందన్నారు. అబ్బడు బావి త్రవ్విస్తే కొడుకు పూడ్చేశాడు అన్న సామెత తరహా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు సృష్టించిన జాతీ సంపదను మోడీ ప్రభుత్వం తెగ అమ్మేస్తుందని మండిపడ్డారు. అందుకు వైకాపా, టీడీపీ, జనసేనలు మద్దతివ్వడం శోచనీయమన్నారు. ఈనెల 15న విశాఖ పట్టణంలోని త్రిష్ణా మైదానంలో కాంగ్రెస్ నైతృత్వంలో విశాఖ ఉక్కు పరిరక్షణ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దృవకుమార్ రెడ్డి, సుబ్రమణ్యం, రామకృష్ణ, నరసింహారెడ్డి, ఉత్తన్న, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ పిల్లల భవిష్యత్తుకు భరోసా

**ఉర్దూ కళాశాల ఏర్పాటు సిఎంకు కృతజ్ఞతలు**

**అన్నకు తగ్గ తమ్ముడిగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి**

**హజ్ కమిటీ డైరెక్టర్ మునీర్**



వేంపల్లె, మేజర్ న్యూస్: మైనారిటీ పిల్లల భవిష్యత్తుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి భరోసా కల్పిస్తున్నట్లు రాష్ట్ర హజ్ హౌస్ కమిటీ డైరెక్టర్ మునీర్ అన్నారు. బుధవారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దివంగత మహానేత డా.వైఎస్ఆర్ ముస్లిం మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించి. ముస్లిం మైనారిటీల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని చెప్పారు. ఆ 4 శాతం రిజర్వేషన్ల ద్వారా ఎంతోమంది పేద ముస్లిం విద్యార్థులు ఉన్నత చదువులు చదివారని, ప్రస్తుతం ఉన్నత స్థాయిలో ఉన్నారన్నారు. అదేతరహా తన తనయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముస్లింలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించారని, మైనారిటీ పిల్లలు చదువుల్లో వెనుకబడ్డారని గుర్తించి.. మాతృభాష ఉర్దూలో ఉన్నత చదువులు చదివేటందుకు దూరపు ప్రాంతాలకు వెళ్లకుండా వేంపల్లెలో ఉర్దూ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయడం హర్షించదగ్గదని కొనియాడారు. చాలా మంది నిరుపేద ముస్లిం కుటుంబాలు తమ పిల్లలను 10 వ తరగతి వరకు చదివించి, ఆపై చదువులు చదివించేందుకు ఆర్థిక పరంగా, దూరప్రాంతాలకు పంపేందుకు ఇష్టపడక.. మధ్యలోనే చదువులు మానిపించే పరిస్థితి ఉందన్నారు. కానీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మైనారిటీ పిల్లలు బాగా చదివి, మంచి స్థానానికి అధిరోహించేందుకు ఉర్దూ జూనియర్ కళాశాలకు సంబంధించి అధునాతన హంగులతో, కార్పొరేట్ కళాశాలలకు ఏమాత్రం తగ్గకుండా డిజిటల్ ల్యాబ్, లైబ్రరీ, మౌలిక వసతులు కల్పించారన్నారు. అందుకు దాదాపు రూ. 7. 76 కోట్ల నిధులు ఖర్చు చేశారన్నారు. ముస్లిం మైనార్టీలు తమ పిల్లలను 10 వ తరగతి వరకు కాకుండా ఉన్నత చదువులు చదివించేందుకు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాలలో తమ పిల్లలను చేర్పించి..భవిష్యత్తుకు బాసటగా నిలవాలని ఆకాంక్షించారు. అలాగే అన్నకు తగ్గ తమ్ముడిగా కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఎల్లవేళలా ముస్లింల అభివృద్ధికి, సంక్షేమానికి ఎనలేని సేవలు అందిస్తున్నారని..ఎప్పటికీ ప్రతి ముస్లిం కుటుంబం వైఎస్ కుటుంబం వెంటే నడుస్తోందన్నారు.

# ప్లాస్టిక్‌ను నివారించండి పర్యావరణాన్ని కాపాడండి

## ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్




మైదుకూరు మేజర్‌న్యూస్: మైదుకూరులోని శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్బి సురేష్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నేషనల్ సర్వీస్ స్కీమ్ ఎన్ఎస్ఎస్ స్పెషల్ ప్రోగ్రాం 5వ రోజులో భాగంగా ప్లాస్టిక్ నివారిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దామంటూ గొల్లపల్లె మరియు వెంకటాపురం గ్రామాలలో ప్లాస్టిక్ వస్తువులను నిర్మూలించడానికి వాడవాడలో ర్యాలీ చేపట్టి ప్లాస్టిక్ చెత్త వస్తువులను సేకరిస్తూ పల్లె ప్రాంతాలలో అవగాహన కల్పిస్తూ ర్యాలీ చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ మాట్లాడుతూ ప్లాస్టిక్ నో చెప్పండి, ప్లాస్టిక్ ని నివారించండి పర్యావరణాన్ని కాపాడండి ప్లాస్టిక్ కప్పు వద్దు,పేపర్ కప్పు వాడుదాం,ప్లాస్టిక్ కవర్ వద్దు, కాటన్ పేపర్ వాడదాం,ప్లాస్టిక్ ప్లేట్లు వద్దు అరటి ఆకు,పేపర్ ప్లేటు వాడుదాం,ప్లాస్టిక్ బాటిల్ వద్దు కాపర్, స్టీల్ బాటిల్ వాడదాం ప్రతి ఒక్కరూ ఇలా ప్రతిజ్ఞ చేద్దాం. భారతదేశ పౌరులమైన మీము ప్లాస్టిక్ వినియోగాన్ని విసర్జించి ప్లాస్టిక్ విపత్తును నిర్మూలిస్తామని ప్లాస్టిక్ కాలుష్యం నుంచిభూగోళాన్ని కాపాడిప్లాస్టిక్ రహిత, పర్యావరణ హిత సమాజ స్థాపనే కర్తవ్యంగా కృషి చేస్తామని ప్రతిజ్ఞ విద్యార్థిని విద్యార్థులతో ఊరివారితో చేయించడం జరిగింది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా వ్యర్థాలను నివారించడం 'మన బాధ్యత'మనం ఏ ప్రదేశానికి వెళ్లి చూసినా సరే పడేసిన ప్లాస్టిక్ వ్యర్థాలు చాలా ఎక్కువగా కనిపిస్తూఉంటాయి. ఇలా ప్లాస్టిక్ వ్యర్థాలను నిర్లక్ష్యంగాఎక్కడపడితే అక్కడ పడెయ్యడం వల్లఅనేక నష్టాలు సంభవిస్తున్నాయి. ప్లాస్టిక్ డ్రైనేజీల్లో పడెయ్యడం వల్ల అవి మూసుకుపోయి, మురుగునీరు అక్కడే నిల్వ ఉండిపోవడం వల్ల దుర్వాసనతో పాటూ అనేక రోగాలు వ్యాప్తి చెందుతున్నాయి.విచ్చలవిడిగా పడేసిన ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిలో విపరీతంగా పేరుకుపోవడంతో వర్షపు నీరు ఇంకే మార్గం లేక భూగర్భజలాలుతగ్గిపోతున్నాయి. నేలలో, నీటిలో చేరి ఇవి విడుదల చేసే హానికర రసాయనాల కారణంగా ఆప్రాంతంలో పండించే ఆహార పంటలు, తాగునీరు కలుషితమైపోవడంతో ఆరోగ్యానికి హాని ఏర్పడుతుంది. జీవజాతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయి. ప్లాస్టిక్ సంచుల్లో పెట్టి పడేసిన ఆహార వ్యర్థాలను జంతువులు పక్షులు చేపలు తినడం వల్లవాటి కడుపులో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయి వాటి ప్రాణానికి ప్రమాదంఏర్పడుతుంది. ప్లాస్టిక్ నెలలోకి చేరి నేలని సారవంతం చేసే సూక్ష్మ పోషకాలు ఉన్న జీవుల్ని నాశనం చేసి నేల సారాన్ని దెబ్బతీస్తాయి. ఒక గంటలో వినియోగించిన ప్లాస్టిక్ను తాడులా కడితే భూమిని 7 సార్లుచుట్టొచ్చు ప్లాస్టిక్ భూమిలో కరగాలి అంటే కొన్ని వేల సంవత్సరాల సమయం పడుతుంది.వీలైనంత వరకు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాం.అలాగే మనం ఉపయోగించిన ప్లాస్టిక్ వ్యర్థాలను ఇంట్లో అయినా, బయట అయినా,ఇంకెక్కడైనా సరే డస్ట్ బిన్లో మాత్రమే పడేద్దాం. పర్యావరణాన్ని కాపాడుకుందాం అంటూ పల్లె పల్లెలో అవగాహన సదస్సు తో ర్యాలీ చేపట్టడం జరిగింది.

## అంగన్వాడీ జీతాలు తక్షణమే చెల్లించాలి

### ఏఐటియూసి నేత బాదుల్లా




వేంపల్లె, మేజర్‌న్యూస్: అంగన్వాడీ కార్యకర్తలకు సంబంధించి 3 నెలలు పెండింగ్ లో ఉన్న జీతాలు తక్షణమే ప్రభుత్వం చెల్లిచాలని ఏఐటియూసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కెసి.బాదుల్లా డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఎస్టీయూ కార్యాలయంలో మాట్లాడుతూ జగనన్న సంపూర్ణ పోషణ, ప్రీస్కూల్ పిల్లలకు పాలు, బియ్యం, నూనె, కందిపప్పు, గుడ్లు తదితర వాటిని ప్రభుత్వం రెండు నెలల నుంచి సక్రమంగా సరఫరా చేయడం లేదన్నారు. దీంతో అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఏమి వండిపెట్టాలో తెలియని పరిస్థితుల్లో టీచర్లు ఉన్నారన్నారు. సమ్మె కాలంలో ఇస్తామన్న వేతనాలు, గత మూడు నెలలుగా పెండింగ్ లో ఉన్న అద్దె బకాయిలు తక్షణమే ఖాతాల్లో జమ చేయాలని కోరారు. సకాలంలో వేతనాలు రాకపోవడంతో బయట నుంచి అప్పులు తెచ్చి అంగన్వాడీ కేంద్రాలు నడుపుతున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి నాయకులు రామాంజనేయులు, బాలాజీ పాల్గొన్నారు.

## సమాజ్ వాది పార్టీ కార్యచరణ పై సమావేశం



సిద్ధవటం,మేజర్ న్యూస్ : సిద్ధవటం సమాజ్వాది పార్టీ కార్యాలయంలో బుధవారం జిల్లా అధ్యక్షుడు భవనాసి వెంకట సుబ్బరాయుడు ఆధ్వర్యంలో పార్టీ కార్యాచరణ పై సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ సమాజవాదీ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు పార్టీని ముందుకు తీసుకెళ్లేందుకు చర్చించడం జరిగింది అన్నారు. అనంతరం కడప జిల్లా అసెంబ్లీ అభ్యర్థుల సమక్షంలో అందరికీ సమాజ్వాది పార్టీ సింబల్ గాలి పంపు గుర్తును చూపించడం జరిగింది. ప్రతి ఒక్కరూ తమ తమ నియోజకవర్గాలకు వెళ్లి పార్టీ సింబల్స్ ను ప్రజలకు చూపించి ఓట్లు అభ్యర్థించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ గెలుపు దిశగా ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. పార్టీ గుర్తుపై ఉమ్మడి కడప జిల్లాలోని అసెంబ్లీ అభ్యర్థులు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా కడప జిల్లాలోని అసెంబ్లీ అభ్యర్థులు పార్టీ కార్యక్రమాలు చేసుకునుటకు ముందుకు పోవడానికి ప్రతి ఒక్కరు సూచనలు సలహాలు పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అభ్యర్థులందరూ పాల్గొనడం జరిగింది.

## పదవ తరగతి విద్యార్థులకు ఉచిత పరీక్షా సామాగ్రి పంపిణీ

### పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవిబాబు



ఖాజీపేట మేజర్ న్యూస్: ఖాజీపేట మండలం అప్పనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఆదరణ సేవా సంస్థ ఆధ్వర్యంలో అప్పనపల్లి సచివాలయం సెక్రటరీ పుల్లయ్య యాదవ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవిబాబు చేతులమీదుగా పదవ తరగతి చదువుతున్న 25 మంది విద్యార్థులకు ఉచిత పరీక్షా సామాగ్రి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సచివాలయం సెక్రటరీ పుల్లయ్య యాదవ్ మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో, రాబోవు పదవ తరగతి పరీక్షలను కష్టపడి చదివి,మంచి మార్కులు సంపాదించి మంచిపేరు తీసుకుని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలగా ప్రధానోపాధ్యాయులు రవిబాబు, ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి,భాస్కర్, ఆదరణ సేవా సంస్థ అధ్యక్షుడు బైసాని సత్య నారాయణ, కుండా మాధవ,మీకోసం విష్ణు వర్ధన్, నెహ్రూ యువ కేంద్రం వాలంటీర్ ఉపేంద్ర, వీర నరేష్ తదితరుల పాల్గొన్నారు.

## పట్టుదలతో చదివితే ఉన్నత పదవులు సాధ్యం



సిద్ధవటం, మేజర్‌న్యూస్ : విద్యార్థులు కృషి, పట్టుదలతో చదివితే భవిష్యత్తులో ఉన్నత పదవులు సాధిస్తారని ఎంఈవో శంకరయ్య సూచించారు. సిద్దవటం మండలం టక్కోలు జడ్పి ఉన్నత పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ పాఠశాల హెచ్ ఎం ఉమామహేశ్వరుడు అధ్యక్షతన నిర్వహించారు. ఎంఈవో శంకరయ్య, హెచ్ ఎం ఉమామహేశ్వరుడు మాట్లాడుతూ తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవించినపుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎన్నుకుని సాదించినపుడే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుతారని తెలిపారు. ప్రతి విద్యార్థి నైతిక విద్య, విలువలను పెంచుకోవాలన్నారు. పరీక్షలు రాసే రోజుల్లో విద్యార్థులు ఏకాగ్రతతో చదివి మంచి మార్కులు సాధించాలని వారు సూచించారు. అంతకు ముందు సరస్వతి పూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏపియన్‌జిజిఓన్ రాష్ట్ర నాయకులకు ఆత్మీయ సన్మానం



మైదుకూరు, మేజర్‌న్యూస్ : ఏపిఎన్‌జిజిఓస్ కడప జిల్లా అధ్యక్ష కార్యదర్శుల వారి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ కె వి శివారెడ్డి గారికి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సిహెచ్ పురుషోత్తమ నాయుడు, గార్లకు కడప జెడ్ పి సమావేశ మందిరంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో మైదుకూరు తాలూకా ఏపియన్ జి జి ఓ అధ్యక్షులు గజ్జల చంద్ర మౌళి,కార్యదర్శి శ్రీ మాచనూరు రాఘవయ్య కోశాధికారి శ్రీ లక్కినేని బాబు, రాష్ట్ర నాయకులకు ఘనంగా పూల మాలలతో, శాలువాలతో, బుకే లతో సన్మానం చేశారని మైదుకూరు తాలూకా సెక్రటరీ రాఘవయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శ్రీ రాజన్న, శ్రీ పెంచల్ రెడ్డి, శ్రీ ప్రభాకర్ ,యన్ జిఓ సభ్యులు సువర్ణ, సుజాత, సునీత, వెంకటేశ్వర్లు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక ఎన్నికలకు సర్వసన్నద్ధం కావాలి

### క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

### దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్



మైదుకూరు, మేజర్ న్యూస్ : మైదుకూరు నియోజకవర్గ పోలీస్ అధికారులకు, సిబ్బందికి చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికపై రెండో దశ వర్క్ షాప్ లో దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ రానున్న సార్వత్రిక ఎన్నికలకు పోలీస్ అధికారులు, సిబ్బంది సర్వసన్నద్ధం కావాలని, ఎలాంటి ఘటనలకు తావులేకుండా ముందస్తు ప్రణాళికతో బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ ఆదేశించారు. బుధవారం మైదుకూరు నియోజకవర్గం లోని చాపాడు సమీపంలోని సి.బి.ఐ.టి కాలేజి కాన్ఫరెన్స్ హాల్ లో మైదుకూరు అసెంబ్లీ నియోజకవర్గ పోలీస్ అధికారులు, సిబ్బందికి ఎన్నికల నేపథ్యంలో రెండో దశ వర్క్ షాప్(శిక్షణా కార్యక్రమం) నిర్వహించారు. చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికపై జిల్లా ఎస్.పి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ క్రిటికల్(క్లిష్టతర / సమస్యా త్మక) పోలింగ్ కేంద్రాలు, ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడ్డ వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. మద్యం, నగదు తో ఓటర్లను ప్రలోభ పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ట్రబుల్ మాంగర్లు, రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. గ్రామాల ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకుని సమస్యల గురించి ముందస్తు సమాచారం సేకరిస్తుండాలన్నారు. ఏదైనా సంఘటన జరిగినపుడు వెంటనే ఉన్నతాధికారులకు తెలియచేయాలన్నారు. కార్యక్రమంలో మైదుకూరు డి.ఎస్.పి టి.వెంకటేశులు, సి.ఐ లు, ఎస్.ఐ లు, సెక్టార్ పోలీస్ ఆఫీసర్లు, స్పెషల్ బ్రాంచ్, ఎలక్షన్ సెల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిద్రపోతున్న నిఘా నేత్రాలు

### నిఘా లేని చోటే దొంగతనాలు
### సర్వత్ర అనుమానాలకు తావు
### కెమెరాలు పనిచేయనిచోటే దొంగతనాలు ఎలా

రాజంపేట, మేజర్ న్యూస్: గత కొన్ని రోజులుగా రాజంపేటలో వరుసగా దొంగతనాలు జరుగుతున్నాయి. అయినప్పటికీ దొంగల ఆచూకీ కనపడడం లేదు.సీసీ కెమెరాలు పని చేయనీ చోట్లే దొంగతనాలు జరుగుతుండడంతో పలువురు ఆశ్చర్యంతో పాటు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పలువురి అనుమానం ఏమిటంటే సి సి కెమెరాలు ఏవి ఎక్కడ పనిచేయడం లేదు అని ఎవరికి తెలుసు, ఎలా పనిచేయని చోటే దొంగతనాలు జరుగుతున్నాయి ఆని ప్రజలు చర్చించుకుంటున్నారు.ఎవరో ఒకరు సహకరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇదంతా పక్కన పెడితే ప్రజల అనుమానం ప్రకారం కెమెరాలు పనిచేయని చోటే దొంగతనాలు ఎందుకు జరుగుతున్నాయి. కెమెరాలు ఎక్కడెక్కడ పనిచేయవో ఎవరికి తెలుసు,ఎక్కడ కెమెరాలు పనిచేస్తున్నాయి, ఎక్కడ కెమెరాలు పనిచేయడం లేదు అనే విషయం ఎవరికి తెలుసు, ఇక ఇందులో ముఖ్య విషయం ఏమిటంటే రాజకీయ నాయకుల కార్యాలయాల పరిసరాల్లో నిఘా కెమెరాలు పనిచేస్తున్నట్టు సమాచారం. రాజకీయ నాయకులే నా మనుషులు, మిగతా సామాన్య ప్రజలు ఎలా పోయినా ఎవరికి పట్టదా అని ప్రశ్నలు వస్తున్నాయి. నాయకులవే సొమ్ములు ప్రజలవి చిల్లర పెంకులా అని ప్రజలు వాపోతున్నారు. ఇప్పుడు దొంగతనం కాబట్టి సరిపోయింది రేపు ఎప్పుడైనా ఏదైనా హత్య ఇంకేమైనా జరిగినా కూడా మా పరిస్థితి అంతేనా అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇవన్నీ ఒకలా ఉంటే కొన్ని నెలల కిందట కెమెరాల మరమ్మతుల కొరకు దుకాణ యజమానుల నుంచి వసూలు చేసిన డబ్బులు ఏమైనాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇంకనైనా రాజంపేట లో దొంగల బెడద లేకుండా చూడాలని పలువురు వేసుకుంటున్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివితే విజయం మీ సొంతం..



కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు సెంట్ అంతోని ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో కష్టపడి చదివితే దేనినైనా సాధించవచ్చు అని, పాఠశాల ఫౌండర్ చిత్తా బాల్రెడ్డి తెలిపారు.. బుధవారం స్థానిక ఇంగ్లీష్ మీడియం స్కూలులో ఏర్పాటుచేసిన 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు వారి బిడ్డల పై ఉంచుకున్న ఆశలను నెరవేర్చేందుకు కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని ఆయన తెలిపారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ చిత్తా, రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ,పదవ తరగతి అనేది ఒక తొలిమెట్టు అని ఆయన జ్ఞాపకం చేశారు. జీవితములో మొట్టమొదటి మలుపు రాయి ఇదేనని ఆయన అన్నారు. కనుక విద్యార్థులందరూ రానున్న పరీక్షలపై దృష్టి సారించి మంచి ఫలితాలను సాధించాలని కోరారు. అనంతరం పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఫౌండర్ చిత్తా, బాల్రెడ్డి, వారి సతీమణి జయమ్మ, ప్రధానోపాధ్యాయురాలు చిత్తా ప్రభావతి , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ప్రముఖులు

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: రాయచోటి నియోజకవర్గం సంబేపల్లి మండలం శెట్టిపల్లిగ్రామం పెద్దబిడికిలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత నూతన విగ్రహావిష్కరణ మరియు ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా కార్మిక, కర్మాగారముల బాయిలర్లు, వైద్య సేవల శాఖ ప్రభుత్వ కార్యదర్శి హరిజవహర్ లాల్, రాయచోటి మరియు వైయస్సార్ జిల్లా కలెక్టర్లు అభిషిక్త్ కిషోర్, విజయరామరాజు, రాయచోటి జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజలు ముఖ్య అతిథులకు ఘనంగా ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం శ్రీశ్రీశ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత నూతన విగ్రహావిష్కరణ మరియు ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాలను ముఖ్య అతిథులు ప్రారంభించారు.ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మండపంలో ముఖ్య అతిథులకు ఆలయ అర్చకులు వేదాశ్వీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం గ్రామీణాభివృద్ధిలో భాగంగా ఆలయం సమీపంలో ఉన్న చెరువులో ఉపాధి హామీ పథకం ద్వారా పర్కులేషన్ ట్యాంకు, ట్యాంక్ బండ్ ఏర్పాటుకు తగిన ప్రతిపాదనలు సమర్పించాలని ఈ సందర్భంగా



డ్రామా పిడికి జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ ఆదేశాలు జారీ చేశారు. అలాగే పెద్ద బిడికి గ్రామ అభివృద్ధికి సంబంధించి వివిధ అంశాలపై అధికారులతో కలెక్టరు చర్చించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డిఓ రంగస్వామి, డ్వామా ప్రాజెక్ట్ అధికారి మద్దిలేటి, అన్నమయ్య జిల్లా దేవాదాయ శాఖ అధికారి విశ్వనాథ్, సంబేపల్లి ఎమ్మార్వో, ఎంపీడీవో, గ్రామంలోని ప్రముఖ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా బీసీ సెల్ అధ్యక్షులుగా భత్తుల మల్లికార్జున



కలసపాడు, మేజర్ న్యూస్: బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కలసపాడు మండల బీసీ సెల్ అధ్యక్షులు గా మల్లికార్జున ను నియమించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ కలసపాడు మండల తెలుగు దేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులుగా నియమితులైన మల్లికార్జున యువ కుడు విద్యావంతుడు జ్ఞానశాలి చిన్నతనంలోనే ప్రజా సేవ కై నిత్యం ప్రజలలో ఉంటూ తెలుగుదేశంపార్టీ కార్యకర్త గా సైనికుడుగా పని చేస్తూ బిసి కులాల కలుపుకొని పోయే వ్యక్తి ఇలాంటి వాళ్లకు ఈ పదవి ఇవ్వటం నాకు ఎంతో సంతోషకరంగా ఉందని తెలిపారు .భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ బలోపేతం చేయడానికి బీసీల కులాలను చైతన్యం చేసి కలసపాడు మండల తెలుగుదేశం పార్టీ గెలుపు దిశగా పని చేయాలని ఆమె కోరారు .అనంతరం బత్తుల మల్లికార్జున్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఇంత బాధ్యతమైన పదవి ఇచ్చినందుకు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ నియోజకవర్గ యువ నాయకులు రితీష్ రెడ్డికి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నాను. క్రమశిక్షణగా పార్టీ గెలుపు దిశగా పనిచేస్తానని పార్టీ ఆదేశానుసారంగా ప్రయాణిస్తానని మండలంలోని ఏ బిసి కార్యకర్తగా అన్యాయం జరిగిన ముందుండి పనిచేస్తానని తెలుగుదేశం పార్టీ గెలుపుకు నేను శక్తి వంచన లేకుండా పనిచేస్తానని ఆయన తెలిపారు.

# వైయస్సార్ బీమా పదివేల తక్షణ సహాయం చెల్లింపు



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల లోని స్థానిక నగరిగుట్ట సచివాలయ పరిధిలోని మంజుల యువరాజ్ అనే వ్యక్తి అనారోగ్య కారణంగా మరణించడం జరిగింది వీరికి వైయస్సార్ బీమా తక్షణ చెల్లింపు కింద పదివేల రూపాయలు నామినీ అయినటువంటి మంజుల యువరాజు భార్య మంజుల దేవి కి వైయస్సార్ బీమా అంతిమ సంస్కారాల ఖర్చుల కొరకు తక్షణ చెల్లింపు కింద 10000 రూపాయలు ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో పులివెందుల మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వల్లెపు వరప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, జె ఏ సి అధ్యక్షుడు చంద్రమౌళి , కౌన్సిలర్లు రజియా లక్ష్మీ ప్రసన్న మరియు పార్నపల్లి కిషోర్, సచివాలయం వెల్ఫేర్ సెక్రెటరీ శరత్ బాబు వాలంటీర్ లు రాధ మరియు విజయ్ లు తదితరులు పాల్గొనడం జరిగింది.

# వల్నరబుల్ గ్రామాలను సందర్శించిన జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్



మైదుకూరు, మేజర్‌న్యూస్ : ప్రజలు ఎలాంటి ప్రలోభాలు, భయానికి లోను కాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించు కోవాలని జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా ఎస్పీ మైదుకూరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని వల్నరబుల్ గ్రామాలుగా గుర్తించిన మైదుకూరు నియోజకవర్గంలోని చాపాడు మండలం లోని నక్కల దిన్నె, కుచ్చుపాప, మైదుకూరు పట్టణంలోని మూల బాట వీధి ప్రాంతాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసేందుకు జిల్లా పోలీస్ శాఖ అన్ని ఏర్పాట్లు చేస్తోందని, ఎవ్వరి ప్రలోభాలు, బెదిరింపులకు భయపడవద్దని, పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ప్రలోభాలు, బెదిరింపులు ఎవరైనా చేసినట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. జిల్లా ఎస్పీ వెంట మైదుకూరు డి.ఎస్పీ టి. వెంకటేశులు, మైదుకూరు రూరల్ సి.ఐ శ్రీనాథ్ రెడ్డి, మైదుకూరు సి.ఐ మస్తాన్ తదితరులు ఉన్నారు.

# ఖాతాదారులకు మెరుగైన సేవలు

### కెనరా బ్యాంక్ ఆర్ఎం మురళి మోహన్



వేంపల్లె మేజర్‌న్యూస్: ఖాతాదారులకు తమ బ్యాంకు ద్వారా మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని కెనరా బ్యాంక్ రిజినల్ మేనేజర్ కె.మురళి మోహన్ వెల్లడించారు. బుధవారం స్థానిక కడప రోడ్డులో నూతనంగా నిర్మించిన కెనరా బ్యాంక్ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ భారతదేశంలోనే అతిపెద్ద రెండో జాతీయ బ్యాంక్ కెనరా అన్నారు. దాదాపు రూ.23 లక్షల కోట్లు వ్యాపార లావాదేవీలు కలిగిన బ్యాంక్ అన్నారు. తమ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని తెలిపారు. ఖాతాదారులు కూడా తమ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మేనేజర్ అయూబ్, బ్రాంచ్ మేనేజర్ మనోజ్ కుమార్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ చేయూత చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



పోసుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల మండల అభివృద్ధి కార్యాలయం ఆవరణలో బుధవారం వైయస్సార్ చేయూత పథకం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన వైయస్సార్ చేయూత పథకం 45 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల ఎస్సీ, ఎస్టి, బిసి, మైనారిటీ మహిళలకు ఒక్కొక్కరికి రూ. 18,750లను నాలుగో విడతలో భాగంగా పోరుమామిళ్ల, బి.కోడూరు మండలాలకు సంబంధించిన అక్క చెల్లెమ్మలకు బద్వేల్ శాసనసభ్యురాలు డాక్టర్ సుధా, స్థానిక ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, ప్రభుత్వ సలహాదారు నాగార్జున రెడ్డి , స్టేట్ ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్త విజయ్ ప్రతాప్ రెడ్డి, ఆప్కాస్ స్టేట్ బోర్డ్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి లు చెక్కు ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా,స్వశక్తితో ఎదగాలన్నది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కళామండలి డైరెక్టర్ ఈశ్వరమ్మ, జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ సి భాష, జేఏసీ కన్వీనర్ రమణారెడ్డి, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శారదమ్మ, పుల్లివీడు సర్పంచ్ రఘునాథ్ రెడ్డి, సొసైటీ చైర్మన్ వెంగల్ రెడ్డి, తహసిల్దార్ శిరీష, ఎంపీడీవో పద్మనాభరావు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్బిఐ లైఫ్ నందు వినూత్నమైన జీవిత బీమా పథకాలు

### సీనియర్ డివిజనల్ మేనేజర్ ఆర్.సురేష్ బాబు వెల్లడి




మదనపల్లె,మేజర్ న్యూస్ : ఎస్బిఐ లైఫ్ భీమాతో వినియోగదారుల భవిష్యత్తుకు ధీమా లభిస్తుందని ఎస్బిఐ లైఫ్ సీనియర్ డివిజనల్ మేనేజర్ రాయపాటి సురేష్ బాబు పేర్కొన్నారు.బుధవారం మదనపల్లె పట్టణం అక్షయ రెస్టారెంట్ నందు సీనియర్ బ్రాంచ్ మేనేజర్ శశిధర్ అధ్యక్షతన లైఫ్ మిత్రలతో ఎస్బిఐ లైఫ్ స్కీంలపై అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీనియర్ డివిజనల్ మేనేజర్ రాయపాటి సురేష్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో జీవిత బీమా ఆవశ్యకత మరియు ప్రతి కుటుంబానికి పెట్టుబడి,పొదుపు పథకాలు చాలా ముఖ్యమని వివరించారు.మార్చి నెలలో వ్యాపారస్తులకు మరియు ఉద్యోగస్తులకు ట్యాక్స్ బెనిఫిట్స్ కొరకు ఎస్బిఐ లైఫ్ ను సంప్రదించాలన్నారు.కుటుంబ యజమాని బీమా ఆ కుటుంబానికి రక్షణ కల్పిస్తుందన్నారు.అనంతరం ఏరియా ట్రైనింగ్ మేనేజర్ జి.రవి శంకర్ బాబు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి జీవిత బీమా ఎంతో అవసరమన్నారు.పొదుపు పథకాల గురించి కస్టమర్లు,డిస్ట్రిబ్యూటర్లకు వివరించారు.ఎన్నో వినూత్నమైన జీవిత బీమా పథకాలను ఎస్బిఐ లైఫ్ అందిస్తోందని,వినియోగదారులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనిట్ మేనేజర్లు సి.చిన్న సిద్ధులు,పి.శ్రీనివాసులు,జాకీర్ హుస్సేన్,ముదసర్ అహ్మద్,కల్పనారెడ్డి,పవన్ కుమార్,భువన్ చంద్ర మరియు లైఫ్ మిత్రాలు పాల్గొన్నారు.

# పౌరసత్వ బిల్లును రద్దు చేయాలి

### పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి



చెన్నూరు మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పౌరసత్వ సవరణ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని కమలాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకొని రూపొందిన పౌరసత్వ సవరణ బిల్లు (క్యాబ్)ను వెంటనే రద్దు చేయాలన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని విమర్శించారు.బిజెపి ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన పౌరసత్వ సవరణ బిల్లు మనం రాసుకున్న భారత రాజ్యాంగం విలువలకు పూర్తిగా విరుద్ధంగా ఉందని భారత దేశంలోని ప్రజలందరూ చట్టం ముందు సమానమేనని చెప్పే ఆర్టికల్ 14 కు ఇది పూర్తిగా విరుద్ధమని,లౌకిక రాజ్యాంగ విలువలు కలిగిన మన భారత రాజ్యాంగం ఒక మత రాజ్యాంగంగా మారిపోయే ప్రమాదం ఉందని ఆయన అన్నారు.ఇండియా కూటమి అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కులగనన చేపడతామని ప్రకటించిన నేపథ్యంలో బిజెపి ప్రభుత్వం సిఏఏ బిల్లు తీసుకొచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.బిజెపి ఏకపక్ష విధానాలను అవలంబిస్తోందని ఆరోపించారు.వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించి అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# ఘనంగా ల్యాబ్ టెక్నీషియన్స్ దినోత్సవం

### వైద్య రంగంలో కీలకమైన వ్యక్తి ల్యాబ్ టెక్నీషియన్

### ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు. హేమశిఖరాల రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ : పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రి లోని రక్తనిధి ఆవరణలో ల్యాబ్ టెక్నీషియన్స్ దినోత్సవం పులివెందుల ప్రాంత ప్రభుత్వ మరియు ప్రైవేట్ ల్యాబ్ టెక్నీషియన్స్ బుధవారం కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ల్యాబ్ టెక్నీషియన్స్ రాష్ట్ర అధ్యక్షులు హేమ శిఖరాల రెడ్డి మాట్లాడుతూ వైద్య రంగంలో ల్యాబ్ టెక్నీషియన్ యొక్క పాత్ర ఎంతో ప్రాముఖ్యమైనది అని, ఆ ప్రాముఖ్యత విలువ తీసుకురావడానికి ల్యాబ్ టెక్నీషియన్ లు అందరు ఐక్యత చాటాలని పేర్కొన్నారు. వైయస్ఆర్ ఏపీకాస్ రక్తనిధి రక్తనిల్వ కేంద్రాల ఉద్యోగుల ఐక్య పోరాట సమితి వారు మాట్లాడుతూ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ప్రధాన సమస్యలు ప్రభుత్వం గుర్తించి పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అలాగే కొన్ని వృత్తి సంఘాల కు నిధులు ఏర్పాటు చేసినట్లు గానే ప్రైవేట్ ల్యాబ్ టెక్నీషియన్ లకు ప్రత్యేక నిధులు ఏర్పాటు చేసి, వారి జీవనోపాధికి తోడ్పాటు అందించాల్సిన అవసరం ప్రభుత్వాలకు ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ, ప్రైవేట్ ల్యాబ్ టెక్నీషియన్ లు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతే.. ప్రభుత్వ ధ్యేయం..!

### ఎస్సి కార్పోరేషన్ ఈడి డా.వెంకట సుబ్బయ్య, సోషల్ వెల్ఫేర్ డీడీ సరస్వతి





కడప, మేజర్‌న్యూస్ సమాజంలోని అణగారిన వర్గాలకు అన్ని రంగాల్లో సమున్నత స్థానం తోపాటు.. వారి అభ్యున్నతే లక్ష్యంగా పిఎం-సూరజ్ (%ుాఖ-ాఖ=ాజీ%) పోర్టల్ ద్వారా కేంద్ర ప్రభుత్వం ఆర్థిక రుణ సాయం అందిస్తోందని ఎస్సి కార్పోరేషన్ ఈడి డా.వెంకట సుబ్బయ్య, సోషల్ వెల్ఫేర్ డీడీ సరస్వతిలు సంయుక్తంగా పేర్కొన్నారు.బుధవారం మధ్యాహ్నం ప్రధానమంత్రి కార్యాలయం (%ుామీా%) నుండి వర్చువల్ విధానం ద్వారా.. 'ప్రధాన్ మంత్రి సామాజిక్ ఉత్థాన్ మరియు రోజ్‌గార్ అధారిత్ జనకళ్యాణ్' (%ుావీ-ాఖ=ాజీ%) జాతీయ పోర్టల్‌ను దేశ ప్రధాని నరేంద్రమోడీ దేశ వ్యాప్తంగా ప్రారంచారు. అంతేకాకుండా.. పలు కేంద్ర సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందిన లక్ష మంది వెనుకబడిన వర్గాల పారిశ్రామికవేత్తలకు రుణ సహాయాన్ని పోర్టల్ ద్వారా మంజూరు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ విసీ హాలు నుండి.. ఎస్సి కార్పొరేషన్ ఈడి డా.హెచ్ వెంకట సుబ్బయ్య, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ సరస్వతి, శ్రీనిధి ఏజీఎం రమణా రెడ్డి, ఎల్డిఎం దుర్గా ప్రసాద్ లు హాజరయ్యారు. కాగా దేశంలోని దాదాపు 500 జిల్లాల్లో ఏర్పాటు చేసిన వర్చువల్ కార్యక్రమం ద్వారా.. వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించి లబ్ధిపొందిన మూడు లక్షల అణగారిన వర్గాలకు చెందిన లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా షెడ్యూల్డ్ కులాలు, వెనుకబడిన తరగతులు మరియు పారిశుధ్య కార్మికులతో సహా అట్టడుగు వర్గాలను లక్ష్యంగా చేసుకుని వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో ప్రధాన మంత్రి సంభాషించారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడుతున్న కేంద్ర ప్రభుత్వ నిబద్ధతను తెలియజేశారు. ప్రధానమంత్రి విసి ముగిసిన అనంతరం విసి హాలులో కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులు.. జిల్లాలో ఎస్సి కార్పోరేషన్ ద్వారా ఎన్.ఎస్.ఎఫ్.డి.సి., శ్రీనిధి రుణ మంజూరు ద్వారా 489 మందికి మంజూరైన రూ.2,92,12,180 ల మెగా చెక్కును లబ్ధిదారులకు అందించారు. అలాగే.. నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకోసిస్టమ్ (%చీూహీాూాజు%) కింద మురుగు మరియు సెప్టిక్ ట్యాంక్ కార్మికులకు ఆయుష్మాన్ హెల్త్ కార్డ్‌లు, పీపీఈ కిట్‌లను కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సి కార్పోరేషన్ ఈడి డా. వెంకట సుబ్బయ్య, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ సరస్వతి మాట్లాడుతూ.. ఈ పోర్టల్ ద్వారా కేంద్రప్రభుత్వం అణగారిన వర్గాలకు ప్రాధాన్యతనిస్తూ.. వారి ఆర్థిక శ్రేయస్సుకు, సామాజిక అభివృద్ధికి తోడ్పాటునివ్వడం.. ప్రధాని నరేంద్ర మోదీ నిబద్ధతను ప్రతిబింబిస్తోందన్నారు. సమాజంలోని అత్యంత అట్టడుగు వర్గాలను ఉద్ధరించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పరివర్తనాత్మక చొరవ చూపడం అభినందనీయం అన్నారు. ప్రధానమంత్రి చూపుతున్న ఈ ప్రత్యేక చొరవ.. సవాలుతో కూడిన పరిస్థితుల్లో పనిచేసే ఫ్రంట్‌లైన్ కార్మికుల ఆరోగ్యం మరియు వారి కుటుంబ భద్రతకు భరోసాను ఇస్తుందని ప్రభుత్వాలు అందించే ఇలాంటి సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత సంక్షేమ శాఖలకు చెందిన అధికారులు, డీఆర్డీఏ అధికారులు, ఎస్సి, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన అలబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.